### శ్యామ ప్రసాద్ ముఖర్జీ సేవలు స్ఫూర్తిదాయకం




PCW
తెలుగు దినపత్రిక
PCW News Broadcasting PVT Ltd

### నాయక పోడు తెగను గోండులో కలిపితే అన్ని నష్టాలే...




Published from Hyderabad, circulated to:Hyderabad, Nalgonda, Khammam, Rangareddy, Sangareddy, Warangal, Mbnr, Kurnool, Kadapa, Amaravathi,Krishna

హైదరాబాద్ సంపుటి : 02 సంచిక - 177 ఎడిటర్: నయీంపాషా పేజీలు - 08 రూ - 03/- మంగళవారం 24 జూన్ 2025



### జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమాలపై

# ఫోకస్

- ☛జిల్లాల పర్యటనకు మీనాక్షి నటరాజన్ నిర్ణయం ☛గాంధీభవన్ భేటీలో పలు అంశాలపై సమీక్ష

**హైదరాబాద్,23(పిసిడబ్ల్యూ న్యూస్):** ఏఐసీసీ ఇంచార్జి మీనాక్షి నటరాజన్ మరోసారి జిల్లాల పర్యటనకు సిద్ధమయ్యారు. త్వరలోనే 10 ఉమ్మడి జిల్లాల్లో పర్యటించనున్నట్లు తెలిపారు. ఈ క్రమంలో సోమవారం నియోజికవర్గ నేతలతో మాట్లాడిన మీనాక్షి నటరాజన్ కీలక ఆదేశాలు జారీ చేశారు. జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించాలని అన్నారు. రాజ్యాంగ పరిరక్షణ కోసం జై సంవిధాన్ కార్యక్రమంపై ప్రజల్లో అవగాహన పెంచాలని నేతలకు సూచించారు మీనాక్షి నటరాజన్. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లే బాధ్యత నాయకులపై ఉందని అన్నారు. గాంధీభవన్‌లో జరిగిన సమావేశంలో ఈ మేరకు చర్చించారు. పిసిసి చీఫ్ మహేశ్వర్ గౌడ్ ఆధ్వర్యంలో భేటీ జరిగింది. సీనియర్, జూనియర్ తేడా లేకుండా సమన్వయంతో కలిసి పనిచేయాలని నేతలకు సూచించారు మీనాక్షి నటరాజన్. త్వరలోనే ఉమ్మడి జిల్లాల్లో పర్యటించనున్న మీనాక్షి నటరాజన్.. ఒక్కో గ్రామంలో నియోజకవర్గ నేతలు రాత్రి మిగతావి 2లో

# ఉప ఎన్నికల్లో సత్తాచాటిన ఆప్

- ☛గుజరాత్, పంజాబ్‌లో సీట్లు నిలబెట్టుకున్న ఆమ్ ఆద్మీ
- ☛కేరళలో ఎల్డీఎఫ్‌కు షాక్..కాంగ్రెస్ వశమైన నిలంబర్
- ☛రాజ్యసభకు వెళ్లడం లేదన్న ఆప్ కన్వీనర్ కేజ్రీవాల్



**న్యూఢిల్లీ,జూన్ 23(పిసిడబ్ల్యూ న్యూస్):** గుజరాత్, పంజాబ్ ఉప ఎన్నికల్లో ఆప్ సత్తా చాటింది. గుజరాత్‌లో మిగతావి 2లో


### ట్రిపుల్ ఆర్ రోడ్డు నిర్మాణంలో

# కీలక నిర్ణయం

- ☛చౌటుప్పల్ నుంచి సంగారెడ్డి వరకు 201కి.మీ ఆమోదం
- ☛కాళేశ్వరం కమిషన్‌కు కేబినేట్ మినిట్స్ నోట్ అందచేత
- ☛కొత్తగా స్పోర్ట్స్ పాలసీకి కేబినేట్ ఆమోదం
- ☛రైతుభరోసా విజయవంతంతో నేడు రైతునేస్తం సభ
- ☛బనకచర్లపై రాజీపడేది లేదని నిర్ణయం
- ☛కేబినేట్ నిర్ణయాలు వెల్లడించిన మంత్రి పొంగులేటి



**హైదరాబాద్,జూన్ 23(పిసిడబ్ల్యూ న్యూస్):** చౌటుప్పల్ నుంచి సంగారెడ్డి వరకు 201కి.మీ మేర ఆర్ఆర్ఆర్ నిర్మాణానికి తెలంగాణ కేబినెట్ ఆమోదం తెలిపింది. కాళేశ్వరం కమిషన్ కోరిన మేరకు కేబినేట్ మినిట్స్ వివరాలు అందించాలని నిర్ణయించారు. అలాగే రైతులకు ఇచ్చిన హామీ మేరకు రైతుభరోసా జమ అయినందున మంగళవార రాష్ట్రవ్యాప్తంగా భరోసా రైతు నేస్తం సభలు నిర్వహించాలని మిగతావి 2లో



# ఫోన్ ట్యాపింగ్ వివాదంలో మరో కీలక పరిణామం

- మాజీ సిఎస్ శాంతి కుమారి తదితరుల విచారణ

**హైదరాబాద్,జూన్ 23(పిసిడబ్ల్యూ న్యూస్):** ఫోన్ ట్యాపింగ్ వివాదంలో మరో కీలక పరిణామం చోటు చేసుకుంది. తాజాగా ఈ కేసులో స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీం మాజీ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, జీఏడీ ప్రిన్సిపల్ సెక్రటరీ (పొలిటికల్) రఘునందన్ రావులను విచారణకు పిలిచి వారి స్టేట్‌మెంట్లను నమోదు చేసింది. ఇండియన్ టెలిగ్రాఫ్ యాక్ట్ 1885, సెక్షన్ 5(2) ప్రకారం, ఫోన్ ట్యాపింగ్ మిగతావి 2లో

# స్థానిక ఎన్నికలపై హైకోర్టులో విచారణ

- ఎన్నికల నిర్వహణకు 60 రోజుల సమయం కావాలన్న ఇసి




### రైతు భరోసా నిధుల విడుదలతో

# రైతుల్లో ఆనందం

☛ఇచ్చిన హామీ మేరకు ఎకరాకు 12వేల నిధుల విడుదల ☛నేడు మండలాల్లో రైతుభరోసా సంబరాలు ☛డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క వెల్లడి





# హైదరాబాద్ పలు ప్రాంతాల్లో వర్షం

- ☛నేడు పలు జిల్లాల్లో వర్షాలు పడే అవకాశం
- ☛నిజామాబాద్‌లో ఈదురుగాలుల వర్షం పడే ఛాన్స్
- ☛వాతావరణ విభాగం హెచ్చరిక

**హైదరాబాద్,23(పిసిడబ్ల్యూ న్యూస్):** హైదరాబాద్ మహా నగరంలో పలు ప్రాంతాల్లో సోమవారం సాయంత్రం భారీ వర్షం కురిసింది. పలు ప్రాంతాల్లో వర్షం మిగతావి 2లో

### పేదల ఇళ్లపై, పోడు భూములపై

# బుల్డోజర్ దాడులు

- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర విమర్శలు



**హైదరాబాద్,23(పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ లో పేదల ఇళ్లపై, పోడు భూములపై బుల్డోజర్ల దాడులు కొనసాగుతున్నాయని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రంగా మండిపడ్డారు. హైదరాబాద్‌లోని పేదల ఇండ్లు కూల్చడం తర్వాత, ఇప్పుడు ఆదివాసీల పోడు భూముల పైనా దాడులు జరుగుతున్నాయని ఆయన ఆరోపించారు. ట్విటర్ వేదికగా స్పందించిన కేటీఆర్, 'పేదలపైనా, అడవులపైనా ఇప్పుడు బుల్డోజర్లు దాడి చేస్తున్నాయి. పోడు భూముల్లో వ్యవసాయం చేసి జీవిస్తున్న ఆదివాసీలపై పోలీసులు దాడి చేయడం మిగతావి 2లో

### పూర్తి అవినీతిలో కూరుకున్న పార్టీ

# బిఆర్ఎస్

- ☛రప్పారప్పా ఆ పార్టీ నేతలను జైలులో వేయాలి
- ☛హరీష్ రావు తప్ప మరెవ్వరూ ఆ పార్టీ నుంచి గెలవరు
- ☛28న నిజామాబాద్‌కు హోంమంత్రి అమిత్ షా రాక
- ☛నిజామాబాద్ ఎంపి ధర్మపురి అర్వింద్ వెల్లడి



**నిజామాబాద్,జూన్ 23(పిసిడబ్ల్యూ న్యూస్):** బిఆర్ఎస్ అవినీతిలో కూరుకుపోయిన పార్టీ అని బిజెపి ఎంపి ధర్మపురి అర్వింద్ మండిపడ్డారు. బిఆర్ఎస్ నేతలను రప్పా,రప్పా జైలులో వేయాలని అన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. సిఎం రేవంత్ రెడ్డి ఉదయం బిఆర్ఎస్ ను బెదిరించి సాయంత్రం మిలాఖత్ అవ్వొద్దని సూచించారు. ములాఖత్ అయితే కాంగ్రెస్ కు పుట్టగతులు ఉండవని జోస్యం చెప్పారు. వచ్చే ఎన్నికల్లో బిఆర్ఎస్‌లో మాజీ మంత్రి హరీష్ రావు తప్ప, ఎవరూ గెలవరు అని చెప్పారు. బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ కు ఓటమి తప్పదు అని హెచ్చరించారు. ఈ నెల 29న జిల్లాలో అమిత్ షా పర్యటన చేయనున్నారని ఎంపి అర్వింద్ పేర్కొన్నారు. ఇక్కడి పసుపుబోర్డు కేంద్ర కార్యాలయాన్ని ఆయన ప్రారంభిస్తారని అన్నారు. సోమవారం నిజామాబాద్‌లో ఎంపీ ధర్మపురి అరవింద్ విలేకర్లతో మాట్లాడుతూ.. జూన్ 29వ తేదీన నిజామాబాద్ జిల్లాలో కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా పర్యటించనున్నారని తెలిపారు. పసుపు బోర్డు కార్యాలయాన్ని ఆయన ప్రారంభి ఒచనున్నారని చెప్పారు. నిజామాబాద్ వేదికగా పసుపు బోర్డు ఏర్పాటుతో రైతులకు మిగతావి 2లో

# నేడు రైతు భరోసా విజయోత్సవ సభ

- సచివాలయం రాజీవ్ విగ్రహం వద్ద నిర్వహణ - ఏర్పాట్లను పరిశీలించిన మంత్రి తుమ్మల



**హైదరాబాద్,జూన్ 23(పిసిడబ్ల్యూ న్యూస్):** రైతు భరోసా విజయోత్సవ సభను మంగళవారం నాడు సచివాలయం ఎదురుగా గల రాజీవ్ గాంధీ విగ్రహ ఆవరణలో నిర్వహిస్తున్నట్టు రాష్ట్ర వ్యవసాయ, సహకార,మార్కెటింగ్ జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. రైతు భరోసా విజయోత్సవం సభ నేపథ్యంలో చేపట్టబో యే ఏర్పాట్లపై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, వివిధ శాఖల అధికారులతో కలిసి మంత్రి పరిశీలించారు. మిగతావి 2లో

## జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమాలపై ఫోకస్

(మొదటి పేజీ తరువాయి)

బస చేసి పరిసరాలను శుభ్రం చేయాలని ఆదేశించారు. నామినేటెడ్ పోస్టులు రాని వారికి చోటు కల్పిస్తామని మీనాక్షి నటరాజన్ హామీ ఇచ్చారు. ఇదిలా ఉండగా.. సామాజిక న్యాయానికి కాంగ్రెస్ కట్టుబడి ఉందని, దాని ఆధారంగానే ఇటు పార్టీలో అటు ప్రభుత్వంలో పదవుల పంపిణీ జరుగుతుందని ఆ పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్ అన్నారు. పార్టీలో సీనియారిటీతో పాటు సిన్సియారిటీని ప్రాతిపదికగా తీసుకొని పదవులు ఇస్తామని స్పష్టం చేశారు. శుక్రవారం పీసీసీ అబ్జర్వర్లు, అన్ని జిల్లాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులతో మీనాక్షి నటరాజన్, పీసీసీ చీఫ్ మహేశ్ గౌడ్ జూమ్ మీటింగ్‌లో మాట్లాడారు. నియోజకవర్గాల వారీగా పీసీసీ అబ్జర్వర్లు ఇచ్చిన నివేదిక ఆధారంగా జిల్లా, మండల అధ్యక్షులను ఏ ప్రాతిపదికన నియమించాలి? ఎవరిని నియమించాలి అనే అంశంపై సుదీర్ఘంగా చర్చించారు. అనంతరం పార్టీ నేతలను ఉద్దేశించి మీనాక్షి నటరాజన్ మాట్లాడారు. పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ ఆలోచనకు అనుగుణంగా సమాజంలో ఎవరి వాటా వారికే అనే సిద్ధాంతంతో ముందుకు సాగుతామని చెప్పారు. ఇప్పటి వరకు ఇచ్చిన ప్రతి పదవిలోనూ సామాజిక న్యాయం పాటించామని, ఇకపై కూడా ఇదే పద్ధతిని పాటిస్తామని అన్నారు.

## హైదరాబాద్ పలు ప్రాంతాల్లో వర్షం

(మొదటి పేజీ తరువాయి)

దంచి కొట్టింది. దీంతో లోతట్టు ప్రాంతాలన్నీ జలమయం అయ్యాయి. ట్రాఫిక్‌కు అంతరాయం కలిగింది. గత కొద్దిరోజుల నుంచి వాతావరణం చల్ల బడింది. కొంత సేపు ఎండలు పెట్టినా.. మిగితా సమయం మబ్బులు కమ్ముకుంటున్నాయి. ఈ నేపథ్యంలోనే సోమవారం పలు ప్రాంతాల్లో వర్షం కురిసింది నేడు మంచిర్యాల, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, మహబూబాబాద్, ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం, మేడ్చల్, రంగారెడ్డి, హైదరాబాద్, నాగర్‌కర్నూల్ జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. ఉరుములు మెరుపులతో పాటు ఈదురుగాలుల ప్రభావం ఉంటుందని పేర్కొంది. నిజామాబాద్ జిల్లాలో కూడా గంటకు 30-40 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులతో వర్షాలు పడే అవకాశముందని వెల్లడించింది. ఈ మేరకు ఎల్లో అలెర్ట్ జారీ చేసింది. ప్రస్తుతం నైరుతి రుతుపవనాలు చురుగ్గా కదులుతున్నాయి. ఇవి కశ్మీర్, సిమ్లా మీదుగా హిమాలయాల వరకు విస్తరిస్తుండగా, మరో రెండు మూడు రోజుల్లో దేశమంతటా వ్యాపించనున్నాయని భారత వాతావరణశాఖ, విశాఖపట్నం తెలిపింది. ఈ సారి రుతుపవనాల వ్యాప్తి మాములు కంటే సుమారు 15 రోజులు ముందుగానే వచ్చాయని తెలిపింది. నైరుతి బంగాళాఖాతంలో ఉపరితల ఆవర్తనం ఏర్పడడంతో, 5.8 నుండి 7.6 కిలోమీటర్ల పైన ఆవరించడంతో.. దీనివల్ల రాబోయే రెండు రోజులు వర్షాల సూచన ఉండనుంది. ఉత్తర కోస్తాంధ్రలో ఒకటి రెండు ప్రాంతాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొన్నారు. రాష్ట్రంలోని మిగిలిన ప్రాంతాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన జల్లులు పడే అవకాశముందని వాతావరణ శాఖ తెలిపింది. గంటకు 50 కిలోమీటర్ల వేగంతో గాలులు వీచే సూచనలున్న నేపథ్యంలో, మత్స్యకారులు అప్రమత్తంగా ఉండాలని అధికార అధికారులు హెచ్చరించారు. రుతుపవనాల ఈ చురుకైన ప్రవాహంతో వ్యవసాయానికి అనుకూల వాతావరణం ఏర్పడనుంది.

## నేడు రైతు భరోసా విజయోత్సవ సభ

(మొదటి పేజీ తరువాయి)

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రితో పాటు సహచర మంత్రులు పాల్గొననున్నట్లు పేర్కొన్నారు. రాష్ట్రంలో రైతాంగానికి ప్రభుత్వం అండగా నిలుస్తుందని, తెలంగాణ రైతులను రాజులుగా చూడాలన్నదే ప్రభుత్వ ముఖ్య ఉద్దేశమని అన్నారు. రైతుల వ్యవసాయ పనులకు తొలకరికి ముందుగానే రైతు భరోసాను తొమ్మిది రోజులలో రూ. 9 వేల కోట్ల రూపాయలు రైతు ఖాతాలో జమ చేయడం జరిగిందని స్పష్టం చేశారు. రైతుల సంతోషాలు పంచుకోవడం కోసం రైతు నేస్తం వేదిక ద్వారా మంగళవారం సెక్రటేరియట్ ముందుగల రాజీవ్ విగ్రహం ప్రాంగణంలో విజయోత్సవ సభ నిర్వహించనున్నట్లు, దేశంలో అప్పటి ప్రధాని మన్మోహన్ సింగ్ గారి ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా రైతులకు రూ. 70 వేల కోట్లు రుణమాఫీ జరిగితే తెలంగాణలో ఇప్పుడు 25 లక్షల మంది రైతులకు రుణమాఫీ కింద రూ. 21 వేల కోట్లు చెల్లించటం జరిగిందని అన్నారు. ఇట్టి కార్యక్రమానికి అన్ని జిల్లాల నుండి రైతు భరోసా పొందిన లబ్ధిదారులు పాల్గొననున్నారని , కార్యక్రమం ఏర్పాట్లు ఎక్కడ కూడా లోపాలు లేకుండా, రైతులు ఇబ్బంది పడకుండా ఏర్పాట్లు పక్కాగా ఉండాలని మంత్రి సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. విద్యుత్, త్రాగునీరు, షామియానాలు, సీటింగ్ కెపాసిటీ, ట్రాఫిక్ నియంత్రణ, వాహనాల పార్కింగ్ తదితరు అంశాలపై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి తో అధికారులకు కలిసి దిశా నిర్దేశర చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ ముఖ్య కార్యదర్శి రఘునందన్ రావు, ప్రిన్సిపల్ సెక్రెటరీ అహమ్మద్ నదీమ్, హైదరాబాద్ కమిషనర్ పోలీస్ సివి ఆనంద్, అడిషనల్ డీజీ లా అండ్ ఆర్డర్స్ ఎంఎం భగవత్, ట్రాన్స్పోర్ట్ శాఖ కమిషనర్ సురేందర్ మోహన్, జిహెచ్ఎంసి కమిషనర్ ఆర్ వి కర్ణన్, ఐ అండ్ పి ఆర్ కమిషనర్ సిహెచ్ ప్రియాంక, ఉద్యాన శాఖ కమిషనర్ యాస్మిన్ భాష, ఘాఖఆఅఒ ఎండి ముష్రాఫ్ అలీ, వ్యవసాయ, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఉప ఎన్నికల్లో సత్తాచాటిన ఆప్

(మొదటి పేజీ తరువాయి)

బిజెపికి ఓటమి తప్పలేదు. దేశ వ్యాప్తంగా జూన్ 19న ఐదు అసెంబ్లీ స్థానాలకు ఉప ఎన్నికలు జరగ్గా.. సోమవారం ఓట్ల లెక్కింపుచేపట్టారు. ఈ ఉప ఎన్నికల్లో గుజరాత్‌లో ఆప్ ఒక స్థానాన్ని కైవసం చేసుకొని సత్తా చాటింది. విశావదర్ సీటు నుంచి భాజపా అభ్యర్థి కిరీట్ పటేల్‌పై ఆప్ నేత గోపాల్ ఇటాలియా 17వేల పైచిలుకు ఓట్లతేడాతో విజయం సాధించారు. గుజరాత్‌లో భాజపాకు పూర్తి ఆధిపత్యం ఉన్నప్పటికీ.. 2007 నుంచి విశావదర్ స్థానాన్ని గెలుచుకోలేకపోతోంది. అయితే, గత ఎన్నికల్లో ఈ సీటులో ఆప్ కైవసం చేసుకున్న ప్పటికీ.. ఎమ్మెల్యే భూపేంద్ర భయానీ రాజీనామా చేసి భాజపాలో చేరారు. దీంతో ఆ స్థానానికి జరిగిన ఉప ఎన్నికల్లో మళ్లీ ఆప్ విజయం సాధించింది. అలాగే, గుజరాత్‌లో కాడి అసెంబ్లీ స్థానానికి జరిగిన ఉప ఎన్నికల్లో భాజపా అభ్యర్థి రాజేంద్ర చావ్డా విజయం సాధించారు. కాగ్రెస్ అభ్యర్థి రమేశ్ చావ్డాపై జయకేతనం ఎగురవేశారు. పంజాబ్‌లోని లుథియానా వెస్ట్ సీటుకు జరిగిన ఉప ఎన్నికల్లో అధికార ఆప్ విజయకేతనం ఎగురవేసింది. కాంగ్రెస్ అభ్యర్థి భరత్ భూషణ్ ఆషుపై ఆప్ అభ్యర్థి, రాజ్యసభ ఎంపీ సంజీవ్ అరోడా 10,637 ఓట్ల తేడాతో విజయం సాధించారు. ఇక్కడ ఆప్ అభ్యర్థి అరోడాకు 35,179 రాగా.. కాంగ్రెస్ అభ్యర్థి ఆషుకు 24,542 ఓట్లు, భాజపా అభ్యర్థి జివాన్ గుప్తాకు 20,323 ఓట్లు; అకాలీదళ్ అభ్యర్థికి కేవలం 8,203 ఓట్లు మాత్రమే పోలయ్యాయి. ఇక్కడ ఆప్ ఎమ్మెల్యే గురుప్రీత్ బస్సీ గోగి మరణంతో ఉప ఎన్నిక అనివార్యమైంది. గుజరాత్‌లోని విశావదర్ అసెంబ్లీ స్థానానికి జరిగిన ఉప ఎన్నికల్లో ఆప్ విజయం సాధించడంపై కేజ్రీవాల్ హర్షం వ్యక్తం చేశారు. గుజరాత్ ప్రజలు భాజపాతో విసిగివేసారిపోయారని, ఇప్పుడు వారంతా ఆప్‌వైపే చూస్తున్నారన్నారు. అయితే, తాను రాజ్యసభకు వెళ్లట్లేదని స్పష్టత ఇచ్చిన కేజ్రీవాల్.. ఖాళీ అయ్యే రాజ్యసభ సీటు నుంచి ఎవరు పోటీ చేయాలనేది ఆప్ రాజకీయ వ్యవహారాల కమిటీ నిర్ణయం తీసుకుంటుందన్నారు. మరోవైపు, కేరళలో నిలంబర్ అసెంబ్లీ నియోజక వర్గానికి జరిగిన ఉప ఎన్నికల్లో అధికార ఎల్డీఎఫ్‌కు షాక్ తగిలింది. ఈ సీటులో కాంగ్రెస్ సారథ్యంలోని యూడీఎఫ్ అభ్యర్థి ఆర్యదాన్ షౌకత్ సీపీఎం అభ్యర్థిపై 11,077 ఓట్ల ఆధిక్యంతో విజయం సాధించారు. షౌకత్ ప్రముఖ కాంగ్రెస్ నేత ఆర్యదాన్ ముహమ్మద్ తనయుడు. గత ఎన్నికల్లో ఎల్డీఎఫ్ మద్దతుతో స్వతంత్ర అభ్యర్థిగా గెలిచిన పీవీ అన్వర్ రాజీనామాతో ఈ సీటుకు ఉప ఎన్నిక అనివార్యమైంది. మరోవైపు, పశ్చిమ బెంగాల్‌లోని కాలీగంజ్ అసెంబ్లీ స్థానానికి జరిగిన ఉప ఎన్నికల్లో అధికార తృణమూల్ కాంగ్రెస్ విజయం సాధించింది. టీఎంసీ అభ్యర్థి అలీఫా అహ్మద్‌కు 32,308 ఓట్లు రాగా.. కాంగ్రెస్ అభ్యర్థికి కేవలం 13,144 ఓట్లు మాత్రమే వచ్చాయి. భాజపా అభ్యర్థి 11,987 ఓట్లతో మూడో స్థానానికి పరిమితమయ్యారు. టీఎంసీ సిట్టింగ్ ఎమ్మెల్యే నసీరుద్దీన్ అహ్మద్ మృతితో ఇక్కడ ఉప ఎన్నిక అనివార్యం కాగా.. ఆయన కుమార్తె అలిఫా అహ్మద్‌ను దీదీ బరిలో నిలిపారు.

## ట్రిపుల్ ఆర్ రోడ్డు నిర్మాణంలో కీలక నిర్ణయం

(మొదటి పేజీ తరువాయి)

నిర్ణయించారు. సోమ వారం సుదీర్ఘంగా భేటీ అయిన కేబినెట్ కీలక నిర్ణయాలు తీసుకుంది. భేటీలో తీసుకున్న నిర్ణయాలను మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి మీడియాకు వెల్లడించారు. నేటితో రైతులందరికీ రైతుభరోసా పూర్తవుతుందని, 9 రోజుల్లో రూ. 9 వేల కోట్ల మొత్తాన్ని రైతులకు అందజేశామని తెలిపారు. రైతుభరోసా కార్యక్రమం పూర్తయిన నేపథ్యంలో మంగళవారం సాయంత్రం 4 గంటలకు సచివాలయంలో రైతుల సమక్షంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించబోతున్నట్లు చెప్పారు. ఈ మేరకు కేబినెట్ నిర్ణయించిందన్నారు. రాష్ట్రంలోని అన్ని మండల కేంద్రాల్లోనూ పెద్ద ఎత్తున కార్యక్రమాలు నిర్వహించనున్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధ్యక్షతన సోమవారం కేబినెట్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై మంత్రి మండలితో సీఎం రేవంత్‌రెడ్డి చర్చించారు. ప్రధానంగా స్థానిక సంస్థల ఎన్నికలు, బనకచర్లపై చర్చ జరిగింది. కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై పీసీ ఘోష్ కమిషన్ రాష్ట్ర ప్రభుత్వానికి రాసిన లేఖపై కేబినెట్‌లో సుదీర్ఘంగా చర్చించారు. కాళేశ్వరం ప్రాజెక్ట్‌కి గత కేసీఆర్ ప్రభుత్వంలో మంత్రివర్గ ఆమోదం ఉందా లేదా అనే అంశంతో పాటు పూర్తి వివరాలను ఈ నెల 30వ తేదీలోగా కమిషన్‌కి అందివ్వాలని కేబినెట్ నిర్ణయం తీసుకుంది. పీసీ ఘోష్ కమిషన్‌కు మినిట్స్‌తో కూడిన పూర్తి నివేదిక ఇవ్వాలని తెలంగాణ కేబినెట్ నిర్ణయం తీసుకుంది. అలాగే స్పోర్ట్స్ పాలసీని కేబినెట్ ఆమోదించింది. మంగళవారం తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా రైతు భరోసా విజయోత్సవ సభలు నిర్వహించాలని నిర్ణయం తీసుకున్నారు. రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన 9 లక్షల ఫిర్యాదులను స్పెషల్ డ్రైవ్ ద్వారా క్లియర్ చేయాలని కేబినెట్ నిర్ణయం తీసుకుంది. కాగా, మంత్రివర్గ సమావేశానికి కొత్తగా బాధ్యతలు చేపట్టిన మంత్రులు వివేక్ వెంకటస్వామి, అడ్లూరి లక్ష్మణ్, వాకిటి శ్రీహరి హాజరయ్యారు. 'వ్యవసాయం దండగ కాదు.. పండుగ అనేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని మంత్రి పొంగులేటి అన్నారు. తెలంగాణ నీటి వాటాను ఏపీకి అప్పగిస్తున్నారని దుష్ప్రచారం చేస్తున్నారు. బనకచర్ల బంకను మా ప్రభుత్వానికి రుద్దాలని ప్రయత్నిస్తున్నారు. ఈ ప్రాజెక్టు విషయంలో చట్టపరంగా, న్యాయపరంగా ముందుకెళ్తాం. గోదావరి జలాల్లో ఒక్క చుక్క కూడా వదులుకోవద్దని నిర్ణయం తీసుకున్నాం. గోదావరి జలాల విషయంలో జులై మొదటి వారంలో కేంద్రం వద్ద రాష్ట్ర ప్రభుత్వ వాదనలు వినిపిస్తాం. కాళేశ్వరంపై ఈనెల 30లోపు కమిషన్‌కు పూర్తి వివరాలు ఇవ్వాలని నిర్ణయించాం. కాళేశ్వరానికి గత ప్రభుత్వ మంత్రివర్గ ఆమోదం ఉందా? లేదా? వివరాలు ఇవ్వాలని నిర్ణయించాం' అని పొంగులేటి వివరించారు. నూతన క్రీడా పాలసీకి మంత్రివర్గం ఆమోదం తెలిపింది. క్రీడా కోటాలో రిజర్వేషన్లు పెంచాలని, క్రీడాకారులను ప్రోత్సహించేలా పారితోషికాలు ఇవ్వాలని నిర్ణయించింది. మీడియా సమావేశంలో మంత్రులు పొన్నం ప్రభాకర్, వాకిటి శ్రీహరి కూడా పాల్గొన్నారు.

## ఫోన్ ట్యాపింగ్ వివాదంలో మరో కీలక పరిణామం

(మొదటి పేజీ తరువాయి)

చేయాలంటే రాష్ట్ర హోంశాఖ కార్యదర్శి లేదా డీజీపీ అనుమతితో పాటు, డిపార్ట్‌మెంట్ ఆఫ్ టెలికమ్యూనికేషన్ అనుమతీ తప్పనిసరి. ట్యాపింగ్ చేయాల్సిన నెంబర్ల జాబితాను రివ్యూ కమిటీ పరిశీలించి, అనుమతిని కేంద్రానికి పంపిస్తుంది. అసెంబ్లీ ఎన్నికల సమయంలో, ప్రభాకర్ రావు నేతృత్వంలోని బృందం సుమారు 618 ఫోన్ నెంబర్లను ట్యాపింగ్ కోసం రివ్యూ కమిటీకి సమర్పించింది. అప్పట్లో సీఎస్‌గా ఉన్న శాంతి కుమారి ఆ లిస్ట్ పంపి టెలికం అనుమతులు తీసుకున్నట్లు సిట్ దర్యాప్తులో తేలింది. ఇప్పటికే అదే కేసులో అప్పటి హోంశాఖ కార్యదర్శి, ప్రస్తుత డీజీపీ జితేందర్,ఇంటెలిజెన్స్ చీఫ్ అనిల్ కుమార్‌లకు ప్రశ్నలతో కూడిన నోటీసులు జారీ చేయగా, తాజాగా శాంతి కుమారి, రఘునందన్ రావులను స్వయంగా విచారించి స్టేట్‌మెంట్ రికార్డు చేశారు. కేసు మరింత లోతుగా సాగుతున్న దశలో, ఈ రెండు స్టేట్‌మెంట్లు కీలకంగా మారనున్నాయని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. సాధారణ ఎన్నికల సమయంలో కామారెడ్డిలో రేవంత్ రెడ్డి పోటీలో ఉన్న సమయంలో ట్యాపింగ్ జరిగినట్లు సిట్ బృందం గుర్తించింది. సీఎం రేవంత్ రెడ్డితో పాటు ఆయన తమ్ముడు కొండల్ రెడ్డి, మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు సింగి రెడ్డి హరివర్ధన్ రెడ్డి ఫోన్స్ ట్యాప్ అయినట్లు దర్యాప్తు బృందం గుర్తించింది. వరంగల్ జిల్లా కాంగ్రెస్ నేత బిళ్ళ సుధీర్ రెడ్డి, మేడ్చల్ డీసీసీ అధ్యక్షుడు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి వాంగ్మూలం నమోదు చేసింది. గత బీఆర్ఎస్ హయాంలో ప్రతిపక్ష పార్టీలు, ప్రజా సంఘాల నేతలు సహా జడ్జీల ఫోన్లను కూడా ట్యాప్ చేశారు. ప్రధానంగా ప్రతిపక్ష నేతలు, సొంత పార్టీలోని అనుమానిత ఎమ్మెల్యేలు, వ్యాపార ప్రముఖులపై నిఘా పెట్టారు. స్థానిక బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, మంత్రులు అందించే ఫోన్ నెంబర్స్‌ను మాజీ డీఎస్పీ ప్రణీత్ రావు ఆధ్వర్యంలోని ఎస్ఐబీ టీమ్ ట్యాపింగ్ చేసేది. సంబంధిత వ్యక్తుల వ్యక్తిగత, కుటుంబ, అనుచరుల వివరాలు, వ్యాపార లావాదేవీలను సేకరించేది. ఇలా ప్రభుత్వ పెద్దలు సూచించిన పొలిటికల్ లీడర్ల ఫోన్ నెంబర్స్‌తో పాటు వందల సంఖ్యలో ప్రైవేట్ వ్యక్తుల ఫోన్లను ట్యాపింగ్ చేశారు. ఇందులో ప్రణీత్‌రావుతో కలిసి పని చేసిన కానిస్టేబుల్ నుంచి అడిషనల్ ఎస్పీ స్థాయి అధికారి వరకు అక్రమాలకు పాల్పడినట్లు సిట్ దర్యాప్తులో వెల్లడైంది. ట్యాపింగ్ ద్వారా రికార్డ్ చేసిన ఆడియోలతో పలువురిని బ్లాక్‌మెయిల్ చేసినట్లు సిట్ ఆధారాలు సేకరించింది.

## స్థానిక ఎన్నికలపై హైకోర్టులో విచారణ

- ఎన్నికల నిర్వహణకు 60 రోజుల సమయం కావాలన్న ఇసి




**హైదరాబాద్,జూన్ 23(పిసిడబ్ల్యూ న్యూస్):** ఎన్నికలు నిర్వహించడానికి మరో 60 రోజులు సమయం కావాలని ఎలక్షన్ కమిషన్ హైకోర్టును కోరింది. స్థానిక సంస్థల ఎన్నికల పిటిషన్‌పై తెలంగాణ హైకోర్టు సోమవారం విచారణ చేసింది. ఆరు నెలల తర్వాత స్థానిక సంస్థల ఎన్నికల కేసు విచారణకు వచ్చింది. ఈ సందర్భంగా ప్రభుత్వం తరఫున న్యాయవాదులు తమ వాదనలను కోర్టుకు వివరించారు. ఎన్ని రోజుల్లో ప్రభుత్వం ఈ ఎన్నికలు నిర్వహిస్తుందో చెప్పాలని హైకోర్టు పిటీషనర్లను ప్రశ్నించింది. గత ఫిబ్రవరిలోనే ఎన్నికలు నిర్వహిస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చిందని.. ఎందుకు ఎన్నికలు నిర్వహించలేదని న్యాయస్థానం నిలదీసింది. తెలంగాణ రాష్ట్రంలో కులగణన సర్వే పూర్తి అవ్వలేదని కొంత సమయం కావాలని కోర్టుని ప్రభుత్వం కోరింది. ఎన్నికలు నిర్వహించడానికి మరో 60 రోజులు సమయం కావాలని ఎలక్షన్ కమిషన్ అడిగింది. ఎన్నికలైనా పెట్టాలని లేదా పాత సర్పంచ్‌లనే కొనసాగించాలని పిటీషనర్లు వాదనలు వినిపించారు. ఆరు నెలల్లో ఎన్నికలు పూర్తి చేయాలని నిబంధన ఉందని.. కానీ ప్రభుత్వం ఈ ఎన్నికలు నిర్వహించలేదని పిటీషనర్లు వాదనలు వినిపించారు. కాగా 2024 ఫిబ్రవరి 1వ తేదీన తెలంగాణ సర్పంచ్‌ల పదవీకాలం ముగిసింది. స్థానిక సంస్థల ఎన్నికలపై తెలంగాణ హైకోర్టు తీర్పు రిజర్వ్ చేసింది. పిటిషనర్లు, ప్రభుత్వం, రాష్ట్ర ఎలక్షన్ కమిషన్ వాదనలు విన్న తర్వాత న్యాయస్థానం ఈ తీర్పు ఇచ్చింది. ఎన్నికలు నిర్వహణకు సమయం కావాలని ప్రభుత్వం కోరడంతో తెలంగాణ హైకోర్టు తీర్పు రిజర్వ్ చేసింది.

## పూర్తి అవినీతిలో కూరుకున్న పార్టీ బిఆర్ఎస్

(మొదటి పేజీ తరువాయి)

కొత్త శకం ప్రారంభమైందన్నారు. అలాగే దివంగత నేత డి. శ్రీనివాస్ విగ్రహావిష్కరణ చేయనున్నట్లు వివరించారు. అనంతరం స్థానిక పాలిటెక్నిక్ కళాశాల మైదానంలో రైతు సమ్మేళనం పేరిట కార్యక్రమం నిర్వహిస్తామని ఎంపీ అరవింద్ పేర్కొన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు విషయంలో ఈ రెండు పార్టీలు కలిసి బీజేపీపై దుష్ప్రచారం చేస్తున్నాయని ధ్వజమెత్తారు. కేసీఆర్ కుటుంబానికి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం రక్షణ కవచంగా మారిందని ఆరోపించారు. 'కాంగ్రెస్, బీఆర్ఎస్‌లు రూపాయి నాణేనికి రెండు ముఖాల్లా ఉన్నాయి. కేసీఆర్ అవినీతిపై స్పష్టమైన ఆధారాలు ఉన్నప్పటికీ, కాంగ్రెస్ ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు పూర్తిగా అవినీతితో నిండి ఉందని, రూ. 38 వేల కోట్ల ప్రాజెక్టును రూ. 1.2 లక్షల కోట్లకు పెంచడం ద్వారా కేసీఆర్ భారీ మోసం చేశారని పేర్కొన్నారు. దీనివల్ల అధికారులు, రాజకీయ నాయకులు వందల కోట్లు దోచుకున్నారని ఆరోపించారు. ఇకపోతే, కేసీఆర్ తనను తాను ఇంజినీర్, డాక్టర్ అంటూ ప్రాజెక్టును సమర్థించుకున్నా, విచారణకు వచ్చినప్పుడు కేబినెట్‌లో చర్చించి తీసుకున్న నిర్ణయం అని తప్పించుకోవడం చూస్తే బతకడానికి ప్రయత్నిస్తున్నట్టు అనిపిస్తుందని ఎద్దేవా చేశారు. 'రాహుల్ గాంధీ గతంలో కాళేశ్వరం పై సీబీఐ విచారణ డిమాండ్ చేశారు. ఇప్పుడు మాత్రం ఆ విషయాన్ని మర్చిపోయారు. ప్రజలు కాంగ్రెస్, బీఆర్ఎస్ కుమ్మక్కు రాజకీయాలు అర్థం చేసుకుని, బీజేపీకి అధికారం అప్పగించేందుకు సిద్ధమవుతున్నారని ధర్మపురి అర్వింద్ అన్నారు.

## రైతు భరోసా నిధుల విడుదలతో రైతుల్లో ఆనందం

- ఇచ్చిన హామీ మేరకు ఎకరాకు 12వేల నిధుల విడుదల
- నేడు మండలాల్లో రైతుభరోసా సంబరాలు
- డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క వెల్లడి



**హైదరాబాద్,జూన్ 23(పిసిడబ్ల్యూ న్యూస్):** రాష్ట్ర వ్యాప్తంగా 9 రోజుల్లో రూ. కోట్లలో రైతు భరోసా నిధులు విడుదల చేసినట్లు తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వెల్లడించారు. ఇప్పటి వరకు కోటి 49లక్షల 39వేల 111 ఎకరాలకు రైతు భరోసా అందించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని తెలిపారు. ఎకరాకు రూ.12వేల చొప్పున అన్ని వ్యవసాయ భూములకు అందించినట్లు తెలిపారు. గాంధీభవన్‌లో టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ అధ్యక్షతన నిర్వహించిన జై బాపు, జైభీమ్, జై సంవిధాన్ కో ఆర్డినేటర్ల సమావేశంలో భట్టి విక్రమార్క పాల్గొని మాట్లాడారు. రైతు భరోసా కింద నిధులను రైతుల ఖాతాల్లో ఈ నెల 16 నుంచి జమ చేస్తున్నామని.. ఇది జూన్ 24తో పూర్తవుతుందని భట్టి వివరించారు. మంగళవారం సాయంత్రం 4 గంటలకు అన్ని మండల కేంద్రాల్లో రైతు భరోసా సంబరాలు పెద్ద ఎత్తున చేపట్టాలని సూచించారు. ఈ సమావేశంలో ఏఐసీసీ ఇంఛార్జ్ మీనాక్షి నటరాజన్, సీడబ్ల్యూసీ సభ్యులు వంశీచంద్‌రెడ్డి, ఏఐసీసీ కార్యదర్శి విశ్వనాథం, రాష్ట్ర గ్రంథాలయ ఛైర్మన్ రియాజ్ తదితరులు పాల్గొన్నారు. జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించాలని ఏఐసీసీ ఇంఛార్జ్ మీనాక్షి నటరాజన్ తెలిపారు. సోమవారం గాంధీభవన్‌లో టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ అధ్యక్షతన నిర్వహించిన జై బాపు, జైభీమ్, జై సంవిధాన్ కో ఆర్డినేటర్ల సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడారు. 'రాజ్యాంగ పరిరక్షణకు జై సంవిధాన్ కార్యక్రమంపై అవగాహన పెంచాలి. ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లే బాధ్యత నాయకులపై ఉంది. సీనియర్లు, జూనియర్లు సమన్వయంతో కలిసి పనిచేయాలని సూచించారు.

## పేదల ఇళ్లపై, పోడు భూములపై బుల్డోజర్ దాడులు

(మొదటి పేజీ తరువాయి)

అమానుషం' అని పేర్కొన్నారు. ప్రభుత్వానికి పేదల పట్ల మానవత్వం లేదు, ఆడబిడ్డల పట్ల కనికరం లేదు అని వ్యాఖ్యానించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన వాగ్దానాలు నెరవేర్చలేకపోయిన కాంగ్రెస్ ప్రభుత్వం, ఇప్పుడు వాటిని మరిపించేందుకు బలవంతపు చర్యలకు దిగుతోందని కేటీఆర్ ఆరోపించారు. 'హైడ్రా, మూసీ ప్రక్షాళన పేరుతో హైదరాబాద్‌లో పేదల ఇండ్లను కూల్చడం మొదలై.. పరిశ్రమల పేరుతో లగచర్ల, దిలావర్‌పూర్, పెద్ద ధన్వాడ, చారగొండ, సిరసనగండ్లలో రైతుల భూములపైనా దాడులు జరుగుతున్నాయి' అని చెప్పారు. పట్నం, పల్లె తేడా లేకుండా బుల్డోజర్లను పంపి ప్రజలను బెదిరించడం కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యంగా మారిందని కేటీఆర్ ఆగ్రహించారు. 'ఇది కేవలం భూసేకరణ కాదు.. ప్రజల జీవనాధారాలపై కక్షసాధింపు చర్యలు. పేదల మీద కూల్చే, కాల్చే విధానాలే కాంగ్రెస్ పాలనకు గుర్తుగా మారుతున్నాయని విమర్శించారు.

# శ్యామ ప్రసాద్ ముఖర్జీ సేవలు స్ఫూర్తిదాయకం

- శ్యామ ప్రసాద్ ముఖర్జీకి బిజెపి పరకాల పట్టణ శాఖ ఘన నివాళి



**పరకాల, జూన్ 23(పిసిడబ్ల్యూ న్యూస్):** శ్యామ ప్రసాద్ ముఖర్జీ ఆలోచనలు వారి స్ఫూర్తి నేటి యువతరనికి ఎంతో ఆదర్శనీయమైనవి, ఆయన జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకుని దేశ ఐక్యత కోసం యువత పనిచేయాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ సిరంగి సంతోష్ కుమార్ అన్నారు. సోమవారం మాజీ కేంద్రమంత్రి, జనసంఘ్ పార్టీ స్థాపకుడు శ్యాం ప్రసాద్ ముఖర్జీ ఆబలిదాన్ దివస్ సందర్భంగా సోమవారం భారతీయ జనతా పార్టీ పరకాల పట్టణ శాఖ అధ్యక్షులు గాజుల నిరంజన్ ఆధ్వర్యంలో పట్టణ కార్యాలయంలో వారి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించిన డాక్టర్ సంతోష్ కుమార్ మాట్లాడుతూ.. శ్యామ ప్రసాద్ ముఖర్జీ వీరి త్యాగాలను మర వం, వారి ఆశయాలను కొనసాగించడమే వారికీ మనం ఇచ్చే ఘనమైన నివాళి అని అన్నారు. పరకాల పట్టణంలోని ప్రతి బూతులలో బూత్ అధ్యక్షుల ఆధ్వర్యంలో మొక్కలు నాటి నివాళు లర్పించారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కాచం గురు ప్రసాద్, జిల్లా ప్రధాన కార్యదర్శి, మాజీ కౌన్సిలర్ ఆర్పీ జయంతి లాల్, మాజీ పరకాల మున్సిపల్ చైర్మన్ మార్త రాజభద్రయ్య, మాజీ కౌన్సిలర్ బెజ్జంకి పూర్ణ చారి, పట్టణ ప్రధాన కార్యదర్శి పాలకుర్తి తిరుపతి, పట్టణ ఉపాధ్యక్షులు మిడిదొడ్డి నరేష్, నాయకులు మారేడుగొండ భాస్కరాచారి, కుక్కల విజయ్ కుమార్, వెనిశెట్టి శారద, దంచనాదుల కిరణ్ కుమార్, కానుగుల గోపీనాథ్, కుంట మల్ల గణేష్, దాసరి వెంకటేశ్వర్లు, ముత్యాల దేవేందర్, మేకల ప్రవీణ్, తడక విక్రం, వనం రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# పటాన్ చెరువులోని పలు అభివృద్ధి, నిర్మాణ పనులను పరిశీలించిన కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్







**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి, జూన్ 23 (పిసిడబ్ల్యూ న్యూస్):** పటాన్ చెరువు డివిజన్ పరిధిలోని బ్లాక్ ఆఫీస్ ఆవరణలో గల వాకింగ్ ట్రాక్ ను ఈ రోజు ఉదయం కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ సందర్శించారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ శాంతి నగర్, శ్రీ నగర్ కాలనీ అసోసియేషన్ సభ్యులు, మరియు స్థానికులతో కలసి ముచ్చటిస్తూ వాకింగ్ చేశారు.నిత్యం వందలాది మంది వాకింగ్ చేసే వాకింగ్ ట్రాక్ పరిసర ప్రాంగణమంతా పరిశుభ్రంగా ఉండాలని, ట్రాక్ కి ఇరువైపుల పెరిగిన పిచ్చిమొక్కలను ఎప్పటికప్పుడు తొలగించాలని, చెత్తాచెదారం తొలగించాలని కార్పొరేటర్ జి హెచ్ ఎమ్ సి సిబ్బంది ఆంజనేయులు, యాదయ్య, సాయి కుమార్ లకు ఆదేశం ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో శాంతి నగర్, శ్రీ నగర్ కాలనీ అసోసియేషన్ అధ్యక్షులు అంజిరెడ్డి, కంజర్ల గ్రామ మాజీ సర్పంచ్ సంజీవరెడ్డి,చింతల్ బాయి సంజీవరెడ్డి, టైలర్ విజయ్, జనరల్ సెక్రెటరీ రవీంద్ర గిరి, తదితరులు పాల్గొన్నారు.**పలు కాలనీలలో పర్యటించిన కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్: నిర్మాణంలో ఉన్న అభివృద్ధి పనుల పరిశీలన.**పటాన్చెరువు డివిజన్ పరిధిలోని పలు కాలనీలలో పటాన్చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ సోమవారం ఉదయం పర్యటించడం జరిగింది.ఈ సందర్భంగా డివిజన్ పరిధిలోని చైతన్య నగర్ కాలనీ, గోకుల్ నగర్ కాలనీ, సీతారామపురం కాలనీలలో నూతనంగా నిర్మిస్తున్న డ్రైనేజీ వ్యవస్థ నిర్మాణ పనులను కార్పోరేటర్ పరిశీలించారు.నిర్మాణ పనులు చేపడుతున్న కాంట్రాక్టర్లతో మాట్లాడిన కార్పొరేటర్ నాణ్యత లోపాలు లేకుండా నిర్మాణ పనులను సకాలంలో పూర్తి చేయాలని ఆదేశించారు.

# కురవిలో జరిగే సిపిఐ జిల్లా మహాసభలు జయప్రదం చేయాలి

- మావోయిస్టులతో శాంతి చర్చలు జరపి ప్రజాస్వామ్యాన్ని కాపాడాలి
- నల్లు సుధాకర్ రెడ్డి సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు




**కొరివి,జూన్ 23 (పిసిడబ్ల్యూ న్యూస్):** కొరివిలో జులై 5, 6 తారీకులలో జరిగే సిపిఐ జిల్లా మహా సభలను జయప్రదం చేయాలని పార్టీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు నల్లు సుధాకర్ రెడ్డి పిలుపు నిచ్చారు. మరిపెడ మండల కేంద్రంలో జరిగిన పార్టీ కౌన్సిల్ సమావేశం లో సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ సంక్షేమ పథకాలను అర్హులైన పేదలకు అందే విధంగా పార్టీ శ్రేణులు క్రియాశీలకంగా పనిచేయాలని, గ్రామాలలో పార్టీని విస్తరింప చేయడానికి ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజా సమస్యల పరిష్కా రానికి సమరశీల పోరాటాలు నిర్వహించాలని కోరారు.కగార్ ఆపరేషన్ పేరుతో మావోయిస్టులను ఏకపక్షంగా కాల్చి చంపడాన్ని వెంటనే ఆపాలని మావోయిస్టులతో శాంతి చర్చలు జరిపి ప్రజాస్వా మ్యాన్ని కాపాడాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబ శివరావు, రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కెళ్ళపల్లి శ్రీనివాసరావు జులై 5న జరిగే మహా ప్రదర్శన బహిరంగ సభ లో పాల్గొంటారని, ప్రతినిధుల సభ ఆరో తారీఖున జరుగుతుందని అన్నారుఈ సమావేశంలో సిపిఐ మండల కార్యదర్శి మారగాని బాలకృష్ణ, జిల్లా కౌన్సిల్ సభ్యులు అబ్దుల్ రషీద్, ఐలయ్య, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# పెన్షనర్ వ్యతిరేక చట్టాన్ని తక్షణమే ఉపసంహరించుకోవాలి





**హనుమకొండ, జూన్ 23 (పిసిడబ్ల్యూ న్యూస్):** పెన్షనర్ల కు నష్టం కలిగించే ఇటీవల కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్ లో ఆమోదించిన చట్టాన్ని తక్షణమే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ ఆల్ ఇండియా స్టేట్ పెన్షనర్స్ ఫెడరేషన్ దేశ వ్యాప్త ఆందోళన కార్యక్రమంలో భాగంగా సోమవారం హనుమకొండ లో వున్న వరంగల్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ప్రధానమంత్రి కి విజ్ఞాపన పత్రం పంపాలని కోరుతూ.. జిల్లా కలెక్టర్ కలెక్టర్ సత్య శారద కు అందజేశారు. ఎస్ జి పి ఎ టి వరంగల్ జిల్లా శాఖ ప్రతినిధి బృందం జిల్లా కలెక్టర్ వరంగల్ కి అల్ ఇండియా స్టేట్ పెన్షనర్స్ ఫెడరేషన్ ప్రాతినిధ్య లేఖ 604 మంది పెన్షనర్ల సంతకాలతో మార్కెట్ కమిటీ పెన్షనర్స్ అసోసియేషన్ 150 మంది పెన్షనర్ల సంతకాలతో తేది 23-6-2025 నాడు ఉదయం 11 గం లకు అందజేశారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా అధ్యక్ష ,కార్యదర్శులు కె సుధీర్ బాబు,యన్ సదానందం,గౌరవ అధ్యక్షులు తుమ్మ వీరయ్య, స్పెషల్ టీచర్స్ పెన్షనర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఆర్థిక కార్యదర్శి పి పెద్దయ్య,మార్కెట్ కమిటీ పెన్షనర్స్ అసోసియేషన్ నాగపురి సారయ్య, ఎస్ జి పి ఎ టి రాష్ట్ర ఉపాధ్యక్షులు వెలిశోజు రామ మనోహర్,రాష్ట్ర అసోసియేటెడ్ అధ్యక్షులు జి వీరా స్వామి ,రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి రాజయ్య ,గునిగంటి సాంబయ్య,వి బాబు రావు ,కృష్ణ కుమార్,రాధాక్రిష్ణ రావు, గునిగంటి రమేష్ ,బండి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగుల జీతాలు వెంటనే చెల్లించాలి...

- రెండు నెలల జీతాలు వెంటనే చెల్లించకపోతే భార్య పిల్లలతో కలిసి నిరాహార దీక్ష చేపడతాం
- పుట్టెడు చాకిరి చేస్తున్న , శ్రమకు తగిన వేతనం ఇవ్వకపోవడం, అసలు జీతాలే చెల్లించకపోవడం దారుణం..
- మీడియాతోఆయుష్ వైద్యుల సంఘం ఆవేదన



**కరీంనగర్ జిల్లా,జూన్23(పీసీడబ్ల్యూ న్యూస్):** కాంట్రాక్ట్ బేస్ ఉద్యోగాలతో, అరకోర జీతాలు కూడా సమయానికి ఇవ్వకపోవడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, పుట్టేడు చాకిరి చేస్తున్న , శ్రమకు తగిన వేతనం ఇవ్వకపోవడం, జీతాలు సమయానికి అందించకపోవడం దారుణమని, ఎన్ హెచ్ ఎం ఉద్యోగుల జీతాలను వెంటనే చెల్లించాలని తెలంగాణ ఎన్ ఆర్ హెచ్ ఏం ఆయుష్ వైద్యుల సంఘం నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం రోజున ఎన్ హెచ్ ఎం నాయకులు మీడియా తో మాట్లాడుతూ గత మే నెలలో అందాల్సిన జీతం ఇవ్వలేదని, ఈ నెల అటెండెన్స్ కూడా పంపించామని, ఇంకో వారం రోజులు అయితే జూన్ నెల వస్తుందని, పిల్లల పాఠశాలలు మొదలవుతాయని, జీతాలు సమయానికి ఇవ్వకపోవడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, బాధలు పడుతున్నామని లోగడ మంత్రులు, నాయకులు, ఉన్నత అధికారులకు మొరపెట్టుకున్న కనికరం లేకుండా పోయిందన్నారు. రేపు మాపు అంటూ అందించే జీతాలపై దాటవేత ధోరణి అనుసరిస్తున్నారని, ఖచ్చితంగా జీతాలు ఎప్పుడు వస్తాయో చెప్పడం లేదన్నారు. ఇప్పటికైనా తమ ఉద్యోగుల జీతాలు వెంటనే చెల్లించాలని , సమాన పనికి సమాన వేతనం అందించి మమ్మల్ని శ్రమ దోపిడి నుంచి విముక్తుల్ని చేయాలని కోరారు.జీతాల మీద ఆధారపడిన ఉద్యోగుల జీవితాలను రోడ్డున పడే విధంగా చేయవద్దని ప్రాధేయపడ్డారు. రాబోయే జూలై నెల ఒకటో తేదీ వరకు మే, జూన్ రెండు నెలల జీతాలు వెంటనే చెల్లించాలని , లేని యెడల ఎన్ హెచ్ ఎం ఆఫీసు ముందు ఉద్యోగుల భార్యా పిల్లలతో కలసి నిరాహార దీక్షలు చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఆయుష్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ క్రాంతి కుమార్ , ఉపాధ్యక్షులు డాక్టర్ రాజమోహన్, డాక్టర్ వెంకట స్వామి,ఆర్గనైజింగ్ సెక్రటరీ డాక్టర్ ప్రభాకర్, డాక్టర్ శాంత కుమార్, డాక్టర్ రాజేందర్, డాక్టర్ సబిత, డాక్టర్ భార్గవి, డాక్టర్ మృదుల, డాక్టర్ హర్ష తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద విద్యార్థినికి 'జాంబవవారసులం' ఆర్థిక చేయూత

- అభినందించిన సోషల్ వెల్ఫేర్ డిడి కస్తాల సత్యనారాయణ



**ఖమ్మం, జూన్ 23 (పిసిడబ్ల్యూ న్యూస్ ప్రతినిధి):** ఎన్ఐటి దుర్గాపూర్ పచ్చిమబెంగాల్ లో చదుతున్న నిరుపేద విద్యార్థినికి 'జాంబవవారసులం' గ్రూపు సభ్యులు మానవత్వంతో ఆర్థికసాయం అందజేసి ఆదుకోవడం అభినందనీయమని సోషల్ వెల్ఫేర్ డిడి కస్తాల సత్యనారాయణ అన్నారు. ఖమ్మం జిల్లా, వైరా మండలం పుణ్యపురం గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబానికి చెందిన చెరుకూరి సాంబమూర్తి, లలిత దంపతుల కుమార్తె చెరుకూరి నివేదిత పచ్చిమబెంగాల్ లోని ఎన్ఐటి దుర్గాపూర్ లో ప్రస్తుతం బీటెక్ ఫైనల్ ఇయర్ చదువుతోంది, ఫైనల్ ఇయర్ కాలేజి ఫీజు కొరకు ఇబ్బంది పడుతున్న విషయం తెలుసుకున్న 'జాంబవవారసులం' గ్రూపు సభ్యులు అందరూ కలిసి సమకూర్చిన 53,500- రూపాయలను సోమవారం ఖమ్మంలోని అంబేద్కర్ భవన్ లో ఖమ్మం జిల్లా సోషల్ వెల్ఫేర్ డిప్యూటీ డైరెక్టర్ కస్తాల సత్యనారాయణ చేతులమీదుగా విద్యార్థిని నివేదితకు అందించటం జరిగింది. ఈ సందర్భంగా నివేదిత కుటుంబ సభ్యులు జాంబవవారసులం గ్రూపు సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. పేద విద్యార్థిని చదువుకోవడానికి ఆర్థికసాయం అందించిన జాంబవవారసులం గ్రూపు సభ్యులను డిడి కస్తాల సత్యనారాయణ అభినందించారు. ఈ కార్యక్రమంలో గ్రూపు సభ్యులు కిన్నెర వెంకటేశ్వర్లు, పేరెల్లి శ్రీను, బొజ్జ గంగన్న, గుండ్ల రవి, మరికంటి కన్నారావు, ఆరెంపుల అంబేద్కర్, పెనుగూరి కోటేశ్వరరావు, చేకూరి చైతన్య, పల్లెపోగు కృష్ణ, బొబ్బిలి భరత్ చంద్ర, నెమలి కిశోర్, శ్రీను, సుదర్శన్, పరిమళ రాము, మహేష్, తిరుమలరావు, కోటి, రామకృష్ణ, రామారావు తదితరులు పాల్గొన్నారు.









# సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ...

- ఇందిరమ్మ ఇల్లు నిర్మాణానికి శంకుస్థాపన...

**హుజూరాబాద్,జూన్23(పీసీడబ్ల్యూ న్యూస్):** కమలాపూర్ మండలానికి సంబంధించిన 54 మంది లబ్ధిదారులకు 20,28,500/- విలువ గలిగిన (సీఎంఆర్ఎఫ్) చెక్కులను ఈరోజు హుజరాబాద్ నియోజకవర్గం ఇన్చార్జి ప్రణవ్ బాబు ఆధ్వర్యంలో పంపిణీ చేయగా ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తౌటం ఝాన్సీ రాణి రవీందర్ పాల్గొనైనది. అనంతరం కమలాపూర్ మండల కేంద్రంలో మంజూరైన ఇందిరమ్మ గృహముల లబ్ధిదారులకు ప్రొసీడింగ్స్ పంపిణీ చేసి గృహ నిర్మాణాలకు ముగ్గులు పోసి శంకుస్థాపన చేయనైనది ముఖ్యమంత్రి సహాయ నిధి లబ్ధిదారులు మరియు ఇందిరమ్మ గృహముల లబ్ధిదారులు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వానికి ప్రణవ్ బాబుకి కృతజ్ఞతలు తెలియజేసినారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గూడుపు మొగిలయ్య పాల్గొన్నారు.

# నాయక పోడు తెగను గోండులో కలిపితే అన్ని నష్టాలే...



**మంచిర్యాల జిల్లా ప్రతినిధి, జూన్ 23(పిసిడబ్ల్యూ న్యూస్):** మంచిర్యాల జిల్లా ఆదివాసి నాయక పోడు సేవా సంఘం తెలంగాణరాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో సోమవారం హైదరాబాద్ దిల్ కుశ అతిథి గృహం రాజ్ భవన్ హైదరాబాద్ ట్రైబల్ కమిషన్ జాతోట్ హుస్సేన్ నాయక్ జాతీయ కమిషన్ నెంబర్ కళ్యాణ్ రెడ్డి డైరెక్టర్ జాతీయ ట్రైబల్ ఆధ్వర్యంలో రాష్ట్ర కమిటీ సమావేశం ఏర్పాటు చేశారు. నాయక పోడు తెగ గోండులో కలపడం వల్ల జరిగే నష్టాలు గురించి వివరించడం జరిగింది . రాజకీయపరంగా విద్య ఉద్యోగాల పరంగా ఉపాధి రంగాలలో నాయక పోడులకు అన్యాయం జరుగుతుందని వివరించడం జరిగింది.జాతీయ కమిషన్ స్పందిస్తూ మీకు తప్పకుండా ప్రత్యేక నెంబరు ఇచ్చి న్యాయం జరిగే విధంగా చూస్తాను అని తెలిపారు. దీనికిగాను 45 రోజుల గడువు పెట్టారు. తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు పసుల బుచ్చయ్య, తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొమ్ముల బాపూ . రాష్ట్ర ఉపాధ్యక్షులు తత్రట భీమ్రావు. పూచి గోవర్ధన్ సంయుక్త కార్యదర్శి. దబ్బ శ్రీను. మహబూబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి. దుర్గయ్య,భద్రాది కొత్తగూడెం జిల్లా ప్రధాన కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ అధికారుల పర్యవేక్షణలో ఇందిరమ్మ ఇళ్లకు ముగ్గు

**యాదాద్రి జూన్ 23(పిసిడబ్ల్యూ న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మున్సిపాలిటీలోని ఒకటవ వార్డులో ఇందిరమ్మ ఇల్లుకు ప్రభుత్వ అధికారుల పర్యవేక్షణలో ముగ్గు పోయడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఒకటవ వాడు మాజీ కౌన్సిలర్ చింతలఫణి సునీత శ్రీనివాస్ రెడ్డి. మున్సిపాలిటీ అధికారులు మరియు కమిషనర్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారు తుమ్మల భాగ్యమ్మ మాట్లాడుతూ నాకు ఇందిరమ్మ ఇల్లు ఇప్పిచ్చినందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్యకి మరియు కౌన్సిలర్ చింతలఫణి సునీతకి కృతజ్ఞతలు తెలియజేయడం జరిగినది. దోనకొండ కృష్ణ, ఎండి బాబా, ఉప్పలయ్య, యాదగిరి, మొదలగువారు పాల్గొన్నారు.



## తెలంగాణలో భారీగా తగ్గబోతున్న ఎంపీటీసీ స్థానాలు.. కారణమిదే..!

**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి, జూన్ 23 (పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణలో త్వరలోనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించేందుకు రేవంత్ సర్కార్ కసరత్తు చేస్తుంది. ఎన్నికల నిర్వహణకు సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. ప్రభుత్వం ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేయడమే ఆలస్యం అని రాష్ట్ర ఎన్నికల సంఘం తెలిపింది. జులై చివరి నాటికి లేదంటే ఆగస్టు మొదటి వారానికి.. స్థానిక సంస్థల్లో కొత్త పాలకమండలి కొలవు దీరనుందని అధికారులు చెబుతున్నారు. ఇక గ్రామాల్లో స్థానిక సంస్థల ఎన్నికల సందడి అప్పుడే మొదలయ్యింది. ఇదిలా ఉంటే తాజాగా ఒక ఆసక్తికర వార్త ప్రచారం అవుతుంది. ఇంతకు అది ఏంటంటే.. తెలంగాణలో ఎంపీటీసీ స్థానాలు తగ్గబోతున్నాయట. ఆ వివరాలు..తెలంగాణ రాష్ట్రంలోని 566 జెడ్పీటీసీ, ఎంపీపీ స్థానాలకు ఎలక్షన్ నిర్వహించేందుకు పంచాయత్ రాజ్ శాఖ రెడీ అవుతోంది. దీనికి సంబంధించి తుది జాబితా ఖరారు చేసింది. ప్రస్తుతం ఎన్నికల నిర్వహణ, రిజర్వేషన్ల అమలు వంటి అంశాలను ఓ కొలిక్కి తెచ్చే పనిలో బిజీగా ఉంది. దీనితో పాటుగా.. తెలంగాణలో ఎంపీటీసీల స్థానాల సంఖ్యను కూడా ఫైనల్ చేయనున్నారు అధికారులు. ఇప్పటి వరకు తెలంగాణలో 5,817 ఎంపీటీసీ స్థానాలు ఉండగా ఇప్పుడు ఆ సంఖ్య తగ్గనుందని అధికారులు స్పష్టం చేస్తున్నారు.తెలంగాణలో ఎంపీటీసీ స్థానాలు తగ్గనున్నాయిని అధికారులు తెలుపుతున్నారు. ఇటీవల రాష్ట్రంలో కొత్త మున్సిపాలిటీలు ఏర్పాటు చేయడమే ఇందుకు కారణం అంటున్నారు. అంతేకాక కార్పొరేషన్ సమీపంలోని గ్రామాలను వాటిల్లోనే విలీనం చేశారు. దీంతో పాటుగా మేడ్చల్ జిల్లా మొత్తాన్ని అర్బన్ ప్రాంతంగా మార్చడమే కాక.. ఔటర్ రింగ్ రోడ్డు లోపలి మండలాలన్నింటిని మున్సిపాలిటీలుగా మార్చారు. దీంతో ఎంపీటీసీ సభ్యుల సంఖ్య తగ్గనుందని అధికారులు తెలుపుతున్నారు.ఇదిలా ఉంటే 2019లో 32 జిల్లా పరిషత్ ఛైర్మన్లు, 539 జెడ్పీటీసీ, ఎంపీపీ స్థానాలకు ఎన్నికలు నిర్వహించారు. కానీ ఈ సారి మాత్రం 31 జిల్లా పరిషత్, 566 జెడ్పీటీసీ, ఎంపీపీ స్థానాలకు ఎన్నికలు నిర్వహించబోతున్నారు. ఇక తాజా జాబితా ప్రకారం చూసుకుంటే రాష్ట్రంలో అత్యధికంగా నల్లగొండ జిల్లాలో 33 జెడ్పీటీసీ స్థానాలు ఉండగా.. ఆ తర్వాత స్థానంలో నిజామాబాద్ ఉంది. ఇక్కడ 31 జెడ్పీటీసీ స్థానాలున్నాయి.ఆ తర్వాత సంగారెడ్డి, సిద్దిపేట జిల్లాల్లో 26, కామారెడ్డిలో 25 జెడ్పీటీసీ స్థానాలు ఉన్నాయి. అతి తక్కువ జెడ్పీటీసీ స్థానాలు ఉన్నది.. మంత్రి సీతక్క సారధ్యం వహిస్తోన్న ములుగు జిల్లాలో. ఇక్కడ కేవలం 10 జెడ్పీటీసీ స్థానాలే ఉన్నాయి. ఇక త్వరలోనే వీటికి ఎన్నికలు నిర్వహించేందుకు రెడీ అవుతున్నారు. అలానే స్థానిక సంస్థల ఎన్నికలకు కూడా త్వరలోనే నోటిఫికేషన్ విడుదల కానుంది.

## ఎమ్మెల్యే నాగరాజును కలిసిన సేవాదళ్ జిల్లా అధ్యక్షులు బొచ్చు చందర్



**హనుమకొండ జూన్23(పీసీడబ్ల్యూ న్యూస్):** వర్ధన్నపేట ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజు ను సోమవారం రోజున హనుమకొండ లోని ఎమ్మెల్యే గృహములో హనుమకొండ జిల్లా కాంగ్రెస్ సేవాదళ్ జిల్లా అధ్యక్షులు బొచ్చు చందర్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మాట్లాడుతూ హనుమకొండ జిల్లాలో కాంగ్రెస్ సేవాదళ్‌ను విస్తృతంగా ప్రచారం చేయాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను ప్రజలలో తీసుకెళ్లాలని బొచ్చు చందర్ కు సూచించారు. రానున్న స్థానిక ఎలక్షన్లలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి లను గెలిపించుటకు కృషి చేయాలని చెప్పారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు చిన్నాల గోనాద్, హనుమకొండ నియోజవర్గ కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షులు తాళ్లపల్లి రాజు, కాంగ్రెస్ సేవాదళ్ జిల్లా జనరల్ సెక్రెటరీ తాటికొండ ప్రసాద్, పరకాల ఎస్టీ సెల్ నియోజకవర్గం అధ్యక్షులు పాలకుర్తి శ్రీనివాస్, కాంగ్రెస్ సేవాదళ్ ఇన్స్పెక్టర్ పి యాదగిరి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు కిష్టయ్య, కొక్కిరాల తిరుపతిరావు తదితరులు పాల్గొన్నారు.

## మోత్కూర్ ఎస్‌హెచ్‌ఓగా సీఐ వెంకటేశ్వర్లు బాధ్యతలు



**యాదాద్రి జూన్23(పీసీడబ్ల్యూ న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూర్ మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్కు హౌస్ ఆఫీసర్ (SHO)గా సీఐ సి.వెంకటేశ్వర్లు సోమవారం బాధ్యతలు స్వీకరించారు. రాచకొండ ఎస్బీలో పని చేసిన ఆయన బదిలీపై మోత్కూర్ పోలీసు స్టేషన్ కి వచ్చారు.

## ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో నషాముక్త భారత్ అభియాన్ కార్యక్రమ నిర్వహణ




**గంగాధర,జులై 23 (పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం గంగాధర మండలం మధునా నగర్ లోప్రభుత్వ జూనియర్ కళాశాల గంగాధరలో ఇంటర్నేషనల్ డే ఎగైనెస్ట్ డ్రగ్ అబ్యూస్ నశాముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ గారు మాట్లాడుతూ మాదకదవ్యాలు బారిన పడకుండా జాగ్రత్త పడాలని, మత్తు పదార్థాలు మన జీవితాలను పాడు చేస్తాయని, ప్రతి విద్యార్థి, విద్యార్థిని మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, తమ ఉన్నతమైన భవిష్యత్తును వ్యసనాల బారిన పడి పాడు చేసుకోకూడదని కోరారు. మత్తు పదార్థాలు, మత్తు పానీయాలు లేని సమాజాన్ని చూడాలని ఆ దిశగా మనం ప్రయత్నం చేయాలని కోరారు. విద్యార్థులకు మాదకద్రవ్యాలు వినియోగించడం వలన కలిగే దుష్ప్రభావాలు అనే అంశంపై ఉపన్యాస పోటీలు నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్పిఓ ఎల్ .సురేష్, ఏజీఎంసి పి. గోపాల్, జె. ఇందిరా, పి. ఇందిరా, రాజమహేందర్ రెడ్డి, రాజు మహేశ్వర్, రాజు, మనోహర్, శేఖర్ ఆఫీసు సిబ్బంది మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## పిసిడబ్ల్యూ న్యూస్ చానల్ సంగారెడ్డి జిల్లా స్టాఫ్ రిపోర్టర్‌కు మాతృ వియోగం

- కుటుంబాన్ని పరామర్శించిన జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్ పర్సన్ పుల్లూరి స్వప్న సదానందం



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి, జూన్ 23 (పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా జమ్మికుంట మండలం మడిపల్లి గ్రామానికి చెందిన సంగారెడ్డి జిల్లా పిసిడబ్ల్యూ న్యూస్ చానల్ స్టాఫ్ రిపోర్టర్ అంబాల కిరణ్ కుమార్ మాతృమూర్తి అంబాల వజ్రమ్మ ఇటీవల అనారోగ్యంతో హైదరాబాదులో మృతిచెందగా సోమవారం రోజున జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ పుల్లూరి స్వప్న సదానందం మడిపల్లి గ్రామంలోని మృతురాలు అంబాల వజ్రమ్మ కుటుంబాన్ని పరామర్శించి ఆమె చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి మృతురాలి భర్త అంబాల రాజయ్య కుమారులు అంబాల కిరణ్ కుమార్ అంబాల నరేష్ కుమార్ లను మృతికి గల కారణాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్ పర్సన్ పుల్లూరి స్వప్న సదానందం మాట్లాడుతూ అంబాల వజ్రమ్మ మృతి వారి కుటుంబానికి తీరని లోటని అంబాల వజ్రమ్మ ఆత్మకు శాంతి చేకూర్చాలని భగవంతుని ఆశీర్వాదం ఎల్లవేళలా వారి కుటుంబానికి ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో నగరం గ్రామ శాఖ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు చెరుకు సంపత్, అంబాల రాజు, అంబాల చంద్రయ్య, శనిగరపు రవీందర్, రాం సురేష్, సిరిసిల్ల కిషన్, కొలుగూరి చిన్న, కల్వల శేఖర్, తదితరులు పాల్గొన్నారు

## డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ ఆశయాలతో నడుస్తున్న బిజెపి ప్రభుత్వం...

- 11 ఏళ్ల మోడీ సర్కార్ పాలనలో క్రమశిక్షణ, సుపరిపాలనతో అభివృద్ధికి కొత్త నిర్వచనం...
- బిజెపి జిల్లా అధికార ప్రతినిధి, సెంట్రల్ ఫిలిం సెన్సార్ బోర్డు సభ్యులు బొంతల కళ్యాణ్ చంద్ర...





**తిమ్మాపూర్,జూన్23(పీసీడబ్ల్యూ న్యూస్):** భారతీయ జనతా పార్టీ మాతృ సంస్థ, జనసంగ్ వ్యవస్థాపకులు డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ ఆశయాలను, ఆలోచనలను అమలు చేస్తూ, దేశాన్ని అభివృద్ధి చెందిన భారతదేశంగా తీర్చిదిద్దేందుకు బిజెపి ప్రభుత్వం పూర్తిగా కట్టుబడి ఉందని, 11 ఏళ్ల మోడీ సర్కార్ దేశంలో క్రమశిక్షణ,సుపరిపాలన రెండింటిని దృష్టిలో ఉంచుకొని అభివృద్ధికి కొత్త నిర్వచనాన్ని లిఖించిందని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి, సెంట్రల్ ఫిలిం సెన్సార్ బోర్డు సభ్యులు బొంతల కళ్యాణ్ చంద్ర అన్నారు. తిమ్మాపూర్ మండలం అలుగునూరు పరిధిలోని 134 పోలింగ్ బూత్ లో డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ వర్ధంతి వేడుకలను పురస్కరించుకొని ఆయనకు ఘన నివాళులు అర్పించి, మొక్కలు నాటారు. ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్న బొంతల కళ్యాణ్ చంద్ర మాట్లాడుతూ డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ ఒక దేశంలో రెండు జెండాలు, రెండు రాజ్యాంగాలు ఇద్దరు ప్రధానులు కుదరదు అనే నినాదంతో భారతదేశ సమగ్రత, ఐక్యత కోసం చారిత్రక పోరాటం చేశారన్నారు. శ్యామ ప్రసాద్ ముఖర్జీ త్యాగం, సిద్ధాంతాలు ప్రతి ఒక్కరిని స్ఫూర్తి నిస్తాయన్నారు. జమ్మూ కాశ్మీర్ ను భారతదేశంలో అంతర్భాగంగా మార్చేందుకు దేశాన్ని ప్రేరేపించి, ఒకే దేశం, ఒకే జెండా, ఒకే రాజ్యాంగం కోసం, 370 ఆర్టికల్ రద్దు కోసం పోరాడి బలిదానమైన యోధుడు డాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జీ అని కొనియాడారు. దేశ రాజకీయాలు, విధానాలు,జాతి ప్రయోజనాలు,విద్య, సాంస్కృతిక , జాతీయవాదం వంటి రంగాలలో ప్రత్యేక ముద్ర వేసిన గొప్ప నాయకుడు శ్యామ ప్రసాద్ ముఖర్జీ అన్నారు . శామ ప్రసాద్ ముఖర్జీ ఆశయాలతో బిజెపి ప్రభుత్వం కొనసాగుతుందన్నారు. గత దశాబ్ద కాలంలో మోడీ సర్కార్ సబ్ కా సాత్ సబ్ కా విశ్వాస్ సబ్ కా వికాస్ సబ్ కా ప్రయాస్ అనే మంత్రాన్ని అనుసరించి అన్ని మతాలు, కులాల ప్రజల హక్కులను సాధించడానికి, కాపాడడానికి బిజెపి ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందన్నారు. సామాజిక న్యాయం, జాతీయ ఐక్యత, ముక్కలుగా కనిపించని గొప్ప భారతదేశాన్ని శ్యామ ప్రసాద్ ముఖర్జీ కోరుకున్నారని,బిజెపి మోడీ ప్రభుత్వం ఆయన చూపిన బాటలోనే కొనసాగుతుందని తెలిపారు.

## దివంగత వీవీ గిరి, సంజయ్ గాంధీలకు నివాళులర్పించిన కాంగ్రెస్ నేతలు...



**హైదరాబాద్,జూన్23(పీసీడబ్ల్యూ న్యూస్):** భారత మాజీ రాష్ట్రపతి వరాహగిరి వెంకటగిరి గిరి, దివంగత జాతీయ కాంగ్రెస్ నేత దివంగత నేత సంజయ్ గాంధీ వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటాలకు కాంగ్రెస్ నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. సోమవారం హైదరాబాద్ లోని గాంధీ భవన్ లో జరిగిన వర్ధంతి కార్యక్రమంలో ఏఐసీసీ ఇన్చార్జి మీనాక్షి నటరాజన్ తోపాటు ఎమ్మెల్యేలు ఆది శ్రీనివాస్, కవ్వంపల్లి సత్యనారాయణ, మేయర్ విజయలక్ష్మి, సిడబ్ల్యుసి సభ్యులు వంశీ చంద్ రెడ్డి తదితరులు దివంగత నేతలకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ మాజీ రాష్ట్రపతి వీవీగిరి దేశానికి విశిష్ట సేవలందించారని కొనియాడారు. క్విట్ ఇండియా ఉద్యమం లో ఆయన కీలక పాత్ర పోషించారన్నారు. ఉత్తరప్రదేశ్, కేరళ, మైసూర్ రాష్ట్రాలకు గవర్నర్‌గా సమర్థవంతంగా పని చేశారన్నారు. బ్యాంకుల జాతీయీకరణలో వీవీగిరి ప్రముఖ పాత్ర పోషించారన్నారు. వివిధ హోదాల్లో ఉన్నప్పటికీ కార్మికులకు వ్యతిరేకంగా ప్రభుత్వం తీసుకునే విధానాలు, చర్యలను నిరసిస్తూ పదవులకు రాజీనామా చేసిన సందర్భాలు కూడా ఉన్నాయని ఎమ్మెల్యే గుర్తు చేశారు. మరో జాతీయ నేత దివంగత సంజయ్ గాంధీ కఠిన నిర్ణయాలు తీసుకోవడంలో దిట్ట అని పేర్కొన్నారు.

## లింగంపల్లిలో శాశ్వత ప్రాతిపదికన ఆటో స్టాండ్ ఏర్పాటు

- ఆటో డ్రైవర్ల సంక్షేమానికి సంపూర్ణ సహకారం
- పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి







**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి, జూన్ 23 (పిసిడబ్ల్యూ న్యూస్):**మియాపూర్ నుండి పటాన్చెరు వరకు గల ఆటో కార్మికుల కోసం లింగంపల్లి చౌరస్తాలో నూతనంగా నిర్మించిన ఫ్లైఓవర్ కింద శాశ్వత ప్రాతిపదికన ఆటో స్టాండ్ ఏర్పాటు చేసేందుకు నిర్ణయించినట్లు పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. జాతీయ రహదారి 65 విస్తరణలో భాగంగా లింగంపల్లి చౌరస్తాలో నూతనంగా నిర్మించిన ఫ్లైఓవర్ మూలంగా స్థానికంగా ఆటో స్టాండ్ లేకపోవడం మూలంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఆటో డ్రైవర్లు ఇటీవల ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డికి తెలిపారు. ఉచిత బస్సు మూలంగా గిరాకీలు తగ్గడంతో పాటు ఆటో స్టాండ్ లేకపోవడంతో తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని వాపోయారు. ఈ మేరకు సోమవారం సాయంత్రం పోలీసులు, జాతీయ రహదారుల సంస్థ అధికారులు, ఆటో యూనియన్ సంక్షేమ సంఘం నాయకులతో కలిసి ఆటో స్టాండ్ స్థలం కోసం ఎమ్మెల్యే జీఎంఆర్ బిహెచ్ఇఎల్ చౌరస్తాను పరిశీలించారు. ఎవరికి ఇబ్బందులు తలెత్తకుండా ఫ్లై ఓవర్ కింద మూడు పిల్లర్ల మధ్యన ఆటో స్టాండ్ కోసం స్థలం కేటాయించాలని జాతీయ రహదారుల సంస్థ డి ఈ రామకృష్ణ ఆదేశించారు. సంబంధిత ఉన్నతాధికారులతో చర్చించి వారం రోజుల్లోగా ఆటో స్టాండ్ ఏర్పాటు చేస్తామని ఆయన కార్మికులకు హామీ ఇచ్చారు. ట్రాఫిక్ ఆంక్షలు, ఉల్లంఘనల పేరుతో ఆటో డ్రైవర్లను ఇబ్బంది పెట్టకూడదని, మానవతా దృక్పథంతో వ్యవహరించాలని ట్రాఫిక్ అధికారులకు సూచించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలలోనూ ఆటో డ్రైవర్లకు సముచిత స్థానం కల్పిస్తున్నామని తెలిపారు. భవిష్యత్తులోనూ అండగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నేషనల్ హైవేస్ డి ఈ రామకృష్ణ, రామచంద్రాపురం మాజీ ఎంపీపీ యాదగిరి యాదవ్, ట్రాఫిక్ సిఐ విద్యాసాగర్ రెడ్డి, రామచంద్రాపురం సిఐ జగన్నాథ్, నగేష్ యాదవ్, ఆటో డ్రైవర్ల సంక్షేమ సంఘం రాష్ట్ర నాయకులు గూడెం మధుసూదన్ రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు దస్తగిరి, ఆటో డ్రైవర్లు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## శ్రీ శ్రీ శ్రీ పోచమ్మ తల్లి దేవాలయం 5వ వార్షికోత్సవ మహోత్సవం

- పాల్గొన్న బీఆర్ఎస్ నాయకులు మాదిరి ప్రిథ్వీరాజ్ ముదిరాజ్







**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి, జూన్ 23 (పిసిడబ్ల్యూ న్యూస్):**పటాన్‌చెరు పట్టణంలోని ముదిరాజ్ బస్తిలో గల శ్రీశ్రీశ్రీ పోచమ్మ తల్లి దేవాలయం 5వ వార్షికోత్సవ వేడుకలు సోమవారం ఉదయం ఘనంగా నిర్వహించబడ్డాయి. దేవాలయంలో ప్రత్యేక పూజలు,అన్నదానం వంటి కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో జరగడం విశేషం.ఈ మహోత్సవంలో బీఆర్ఎస్ నాయకుడు మాదిరి ప్రిథ్వీరాజ్ ముదిరాజ్ పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం ప్రిథ్వీరాజ్ మాట్లాడుతూ, శక్తిస్వరూపిణి అమ్మవారి ఆశీస్సులతో పటాన్‌చెరు నియోజకవర్గ ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలి.సమాజాభివృద్ధి, యువత అభ్యున్నతికి అమ్మవారి దీవెనలు ఎల్లప్పుడూ ఉండాలి అని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘానికి చెందిన పెద్దలు, సభ్యులు, స్థానిక ప్రజలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# భారత్ అసలు సిసలైన హీరో శ్యామాప్రసాద్ ముఖర్జీ...

**● తన జీవితాన్ని సిద్ధాంతానికే అంకితం చేసిన మహనీయుడు ● ఒకే దేశం-ఒకే జెండా-ఒకే రాజ్యాంగం కోసం తుదిదాక పోరాడిన నేత ● 370 ఆర్టికల్ రద్దు, మేక్ ఇన్ ఇండియా కోసం పరితపించిన నేత శ్యామా ప్రసాద్ ముఖర్జీ ● ముఖర్జీ ఆశయాలను నెరవేర్చిన నేత నరేంద్ర మోదీ**

**కరీంనగర్,జూన్23(పీసీడబ్ల్యూ న్యూస్):** భారతదేశ అసలు సిసలైన హీరో శ్యామాప్రసాద్ ముఖర్జీ అని కేంద్రహోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కొనియాడారు. ఒకే దేశం ఒకే జెండా ఒకే రాజ్యాంగం ఉండాలని పరితపించడమే కాకుండా 370 ఆర్ధికల్ రద్దు కోసం బలిదానమయ్యారని తెలిపారు. తన జీవిత సర్వస్వం సిద్ధాంతానికే అంకితం చేయడమే కాకుండా ఆ సిద్ధాంతం కోసం అధికార పదవులను కూడా త్రుణప్రాయంగా త్యజించిన మహనీయుడు శ్యామాప్రసాద్ ముఖర్జీ అని స్మరించుకున్నారు. ఈరోజు శ్యామాప్రసాద్ ముఖర్జీ వర్ధంతి. ఈ సందర్భంగా బండి సంజయ్ కరీంనగర్ లోని ఎంపీ కార్యాలయంలో పార్టీ నాయకులతో కలిసి శ్యామాప్రసాద్ ముఖర్జీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అంతకుముందు తన మాత్రుమూర్తితో కలిసి మొక్కను నాటారు. అనంతరం శ్యామాప్రసాద్ ముఖర్జీ దేశం కోసం చేసిన త్యాగాలను స్మరించుకుని మీడియాకు ఒక ప్రకటన విడుదల చేశారు. ఆ ప్రకటన సారాంశం...దేశం కోసం యుద్ధం చేయడానికి సిద్ధంగా ఉండాలని జన సంఘ్ కార్యకర్తలను పిలుపునివ్వడమే కాకుండా కార్యకర్తలకు తుపాకీలిచ్చి పాకిస్తాన్ పై యుద్ధం చేయడానికి పంపిన వీరుడు. పార్టీ, వ్యక్తులు, రాజకీయాల కంటే దేశమే ఫస్ట్ అని చాటి చెప్పిన గొప్ప నేత శ్యామాప్రసాద్ ముఖర్జీ. దేశం కోసం ఆత్మ బలిదానం చేసుకున్న ఏకైక జాతీయ పార్టీ అధ్యక్షులు, పార్లమెంట్ లో ఏకైక ప్రతిపక్ష నేత కూడా ఆయనే. ఒక్క మాటలో చెప్పాలంటే తన జీవితాన్ని సిద్ధాంతానికి అంకితం చేయడమే కాకుండా అదే సిద్దాంతం కోసం పదవులను సైతం త్రుణప్రాయంగా వదిలేసిన మహనీయుడు శ్యామాప్రసాద్ ముఖర్జీ స్వతంత్ర ఫలాలు అట్టడుగు స్థాయి వరకు తీసుకెళ్లాలని పార్లమెంట్ లో పోరాడితే... డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ సైతం శ్యామాప్రసాద్ కు మద్దతు తెలిపారంటే ఆయన గొప్పతనం, కమిట్ మెంట్ ను అర్ధం చేసుకోవచ్చు. ఆనాడు పార్లమెంట్ లో నెహ్రూ మాట్లాడుతూ 'నీ పార్టీ ఎంత? నువ్వెంత? నీ పార్టీని మొత్తాన్ని అణిచివేస్తా'నని చెబితే.... అందుకు ప్రతిగా "నా పార్టీని అణిచివేయడం సంగతి తరువాత చూద్దాం. అణిచివేస్తాననే మీ ఆలోచననే అణిచివేస్తా"నంటూ ధీటుగా బదులిచ్చిన నాయకుడు



శ్యామాప్రసాద్ ముఖర్జీ. భారతదేశ రక్షణ కోసం అణ్వస్త్రాలు ఉండాలని ఆకాంక్షించిన దూరద్రుష్టి కలిగిన నాయకుడు.ఆనాడు కాంగ్రెస్ ప్రభుత్వం స్వదేశీయులు కాశ్మీర్ వెళ్లాలంటే పర్మిట్ కార్డు తప్పనిసరి అని విధానం తీసుకొస్తే నా దేశం వెళ్లడానికి పర్మిట్ కార్డు ఎందుకని ప్రశ్నిస్తూ 'ఏక్ దేశ్ మే దో విధాన్, దో ప్రధాన్, దో నిషాన్ నహీ నహీ ఛలేగా...నహీ ఛలేగా' అంటూ 370 ఆర్టికల్ రద్దు కోసం పోరాడిన మహనీయుడు శ్యామా ప్రసాద్ ముఖర్జీ. ఆనాడు పర్మిట్ అవసరం లేదని పేర్కొంటూ కశ్మీర్ బయలుదేరిన శ్యామా ప్రసాద్ ముఖర్జీని నాటి ప్రభుత్వం అక్రమంగా అరెస్ట్ చేసి కనీస సౌకర్యాలు లేని జైల్లో నిర్బంధానికి గురి చేసింది. ఆనాడు అటువైపుగా వెళుతున్న నాటి ప్రధాని జవహార్ లాల్ నెహ్రూ ముఖర్జీని పరామర్శించాలని సోయి లేకుండా వెళ్లిపోయారు. ఆ నిర్బంధంలోనే అనుమానాస్పద స్థితిలో ముఖర్జీ మరణిస్తే కనీసం విచారణ జరపని అమానవీయ ప్రభుత్వం కాంగ్రెస్ ది. ఆయన చనిపోయాక కాశ్మీర్ కు వెళ్లడానికి వీసా తప్పనిసరి అనే విధానాన్ని నెహ్రూ ప్రభుత్వం రద్దు చేసింది. ఇది బీజేపీ సాధించిన తొలి విజయం. 370 ఆర్టికల్ ను రద్దు చేసి శ్యామా ప్రసాద్ ముఖర్జీ కలలు కన్న ఒకే దేశం ఒకే జెండా ఒకే రాజ్యాంగాన్ని అమలులోకి తీసుకొచ్చిన మహానేత ప్రధానమంత్రి నరేంద్రమోదీ. భారతదేశం ఆర్థిక స్వావలంబన సాధించాలని నిరంతరం శ్యామాప్రసాద్ ముఖర్జీ తపిస్తే మేక్ ఇన్ ఇండియాతో ఆయన కలలను సాకారం చేసి సిద్ధాంతాల అమలుకు పరిపూర్ణంగా కట్టుబడి పనిచేస్తున్న గొప్ప నాయకుడు మోదీ. మోదీ నాయకత్వంలో భారత్ ఆర్థిక ప్రగతిలో అగ్రదేశాలతో పోటీ పడుతోంది. దేశ ప్రజలంతా మోదీ సర్కార్ కు అండగా నిలిచి భారత్ ను విశ్వగురు స్థానంలో నిలపాలనే లక్ష్యంలో భాగస్వాములు కావాలని కోరుతున్నా. ఈ కార్యక్రమంలో బ్జీజేపీ జిల్లా అధ్యక్షులు గంగాడి క్రిష్ణార్డి, కరీంనగర్ కార్పొరేషన్ మాజీ డిప్యూటీ మేయర్ గుగ్గిళ్ల రమేశ్, మాజీ కార్పరేటర్లు బండ రమణారెడ్డి, కొలగాని శ్రీనివాస్ సహా పలువురు నాయకులు హాజరయ్యారు.

# గ్రీవెన్స్ దరఖాస్తులను సాధ్యమైనంత త్వరగా పరిష్కరించాలి

**● అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టొప్పో**

**మహబూబాబాద్ జిల్లా, జూన్ 23(పి.సి.డబ్ల్యూ న్యూస్):** ప్రజలు గ్రీవిన్స్ లో పలు సమస్యలపై చేసుకున్న దరఖాస్తులను సాధ్యమైనంత త్వరగా పరిష్కరించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టొప్పో అన్నారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ లోని ప్రధాన సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణిలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టొప్పో, రెవెన్యూ అదనపు కలెక్టర్ కె.వీరబ్రహ్మ చారీతో కలిసి ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు.ఈ సందర్భంగా గూడూరు మండలం ఎపూరు గ్రామంలోని రేకులతండ కు చెందిన భానోత్ మోతిరాం గత 50 సంవత్సరాల నుండి సర్వే నెం.664/2 లో గల రెండున్నర ఎకరాల భూమిని తన పేరు మీద పట్టా చేసి ఇవ్వాలని కోరారు.మహబూబాబాద్ పట్టణంలోని కె.జి.బి.వి లో ఎస్.కె. షహీన్,పి.నాగమణి హెడ్ కుక్ అసిస్టెంట్ గా తాము కొంత కాలం పనిచేశామని అట్టి కాలానికి జీతం ఇంతవరకు ఇవ్వలేదని, అట్టి కాలానికి నా జీతాన్ని ఇప్పించగలరని కోరారు.గార్ల మండలం సీతంపేట గ్రామానికి చెందిన బానోత్ కృష్ణ చైతన్య తను నిరుద్యోగినని, తన బ్రతుకు దెరువుకు ఆధారంగా ఏదైనా ఉపాధి కల్పించాలని కోరారు.మహబూబాబాద్ మండలం కంబాలపల్లి





గ్రామానికి చెందిన వంగూరి శ్రావంతి తను తన భర్త నుండి విడాకులు పొంది ఒంటరిగా పాపతో జీవిస్తున్నాని, పాపను పోషించుకోవడానికి బ్రతుకు దేరువుగా ఏదేని ఒక కాంట్రాక్ట్ ఉద్యోగాన్ని ఇప్పించగలరని కోరారు. మరిపెడ మండలం నీలకుర్తి గ్రామం రేఖ్యా తండాకు చెందిన బానోత్ బాలు తనకు ఉన్న భూమి సర్వే నెంబర్ కొత్త పాస్ బుక్ లో ప్రభుత్వ భూమి అని పడిందని, అదే సర్వే నెంబర్ తో పాత పాస్ బుక్ లో పట్టా భూమి అని ఉండెనని, నాకు నా తల్లి తండ్రుల నుండి సంక్రమించిన వారసత్వ భూమి తన తమ్ముడి పాస్ బుక్ లో పట్టా భూమి అని తన పాస్ బుక్ లో ప్రభుత్వ భూమిగా పడిందని నా సమస్య పరిష్కరించి సరిచేసి న్యాయం చేయాలని కోరారు. ఈ సందర్భంగా వివిధ శాఖలకు సంబందించి వచ్చిన ( 106 ) దరఖాస్తులను సబంధిత శాఖల అధికారులకు సత్వర పరిష్కారం కొరకు ఆదేశించారు.ఈ ప్రజావాణిలో జెడ్.పి సీ ఈఓ పురుషోత్తం, డి.ఆర్.డి.ఓ మధుసూధనరాజు, హౌసింగ్ డి.ఈ రాజయ్య, ఏ.డి.సర్వే ల్యాండ్ నరసింహ మూర్తి, డి.ఎం.ఇండస్ట్రీ శ్రీమన్నారాయణ, బి.సి, ఎస్.సి, ఎస్.టి, మైనారిటీ డెవలప్మెంట్ అధికారులు నరసింహస్వామి, శ్రీనివాసరావు, శ్రీనివాస్, డి.పి.ఓ హరిప్రసాద్,డి.హెచ్.ఓ మరియన్న, డి.సి.ఓ వెంకటేశ్వర్లు, ఎల్.డి.ఎం.సత్యన్నారాయణ మూర్తి, పెన్షన్ అధికారి శంకర్, కలెక్టరేట్ ఏ.ఓ పవన్ కుమార్, సి.సెక్షన్ సూపరింటెండెంట్ వినోద్, భాభారతి కోఆర్డినేటర్ సురేష్, మండలాల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## శ్యాం ప్రసాద్ ముఖర్జీని ఆదర్శంగా తీసుకోవాలి

**- బిజెపి చిట్యాల మండల అధ్యక్షులు బుర్రకటిష్ గౌడ్**

**చిట్యాల, జూన్ 23(పిసిడబ్ల్యూ న్యూస్) :** చిట్యాల మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ చిట్యాల మండలాధ్యక్షుడు బుర్ర వెంకటేష్ గౌడ్ ఆధ్వర్యంలో శ్రీ శ్యామ ప్రసాద్ ముఖర్జీ గారి 72వ వర్ధంతిని జరుపుకోవడం జరిగింది అనంతరం బుర్ర వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ ఒక హిందూ భావాజాలం కలిగిన వ్యక్తి అఖండ భారత వా నిని నిర్మించాలని దృఢ సంకల్పంతో అహర్నిశలు దేశం కోసం పరితపించిన మహానీయుడు శ్యామ ప్రసాద్ ముఖర్జీ అని దానిలో భాగంగానే ఒకే దేశం ఒకే ప్రధాని అనే నినాదంతో ఆనాడు భారతీయ జన సంఘ్ ను స్థాపించి అది అనంతరం జనతా పార్టీగా ఉద్భవించి ఇప్పుడు భారతీయ జనతా పార్టీగా మారి దేశం కోసం ధర్మం కోసం పనిచేసే ఏకైక పార్టీ ప్రపంచంలో ఏదైనా ఉన్నది అంటే అది భారతీయ జనతా పార్టీ మాత్రమేనని అన్నారు ఈ కార్యక్రమంలో బిజెపి ఓబీసీ మోర్చ జిల్లా అధ్యక్షుడు తీగల జగ్గయ్య సీనియర్ నాయకుడు సుద్దాల వెంకట రాజ వీరు గుండ సురేష్ గోపగాని స్వామి వెంకటేశ్వర్లు మార్త అశోక్ రాయిని శ్రీనివాస్ సారంగపాణి చింతల రాజేందర్ సాదా సదానందం అనుప మహేష్ కేంసారపు ప్రభాకర్ రాకేం శ్రావణ్ సూర శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## బండి సంజయ్ వ్యాఖ్యలను ఖండించిన ఎమ్మెల్యే గంగుల కమలాకర్..



**కరీంనగర్ టౌన్ జూన్ 23(పిసిడబ్ల్యూ న్యూస్):**బండి సంజయ్ వ్యాఖ్యలను నగర ఎమ్మెల్యే గంగుల కమలాకర్ ఖండించారు, కాంగ్రెస్ నేతలు మాజీ సీఎం కేసీఆర్ పై చేస్తున్న విమర్శలను చూస్తుంటే వారు రాష్ట్రానికి సీఎం కేసీఆర్ అనే భ్రమలోనే ఉన్నా రని అనుమానం కలుగుతుందని గంగుల కమలాకర్ అన్నారు. కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ అవగాహన లేకుండా తప్పుడు నివేదికలతో కాళేశ్వరంపై మాట్లాడడం సరికాదన్నారు. రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం నడుస్తుందో ఎన్డీఏ ప్రభుత్వం నడుస్తుందో అర్థం కావడం లేదు అని తెలిపారు.

# రైతుల వ్యవసాయ ప్రణాళికపై చిత్తశుద్ధి లేని ప్రభుత్వం

**● రైతులకు సరిపడా విత్తనాలు ఎరువులు రుణాలు అందించాలి ● రైతాంగ సమస్యలపై జులై 7న రాష్ట్ర వ్యాప్త ఆందోళనలు**

**● ఏఐకేఎఫ్ రాష్ట్ర కమిటీ సమావేశ నిర్ణయం**

**నర్సంపేట జూన్ 23, (పీసీడబ్ల్యూ న్యూస్):** వ్యవసాయ సీజన్లో రైతులకు అవసరమైన విత్తనాలు ఎరువులు రుణాలు పరికరాలు సరిపడా అందించే విధంగా సమగ్ర ప్రణాళిక రూపొందించి భూసార పరీక్షలు నిర్వహించడంలో ప్రభుత్వ యంత్రాంగం చిత్తశుద్ధి ప్రదర్శించడం లేదని ఏఐకేఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దారపు రమేష్ రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు వల్లపు ఉపేందర్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు.అఖిల భారత రైతు సమాఖ్య (ఏఐకేఎఫ్) రాష్ట్ర కమిటీ సమావేశం రాష్ట్ర అధ్యక్షుడు వస్కుల మట్టయ్య అధ్యక్షతన వరంగల్ ఓంకార్ భవన్ లో జరిగింది.ఈ సమావేశంలో ప్రస్తుతం రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యలు ప్రభుత్వ అనుసరిస్తున్న విధానాలు పరిష్కార మార్గాలు చర్చించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా కోటిన్నర ఎకరాల్లో సాగు అయ్యే అవకాశం ఉన్నందున అందుకు తగిన విధంగా విత్తనాలు ఎరువులు సమకూర్చడంలో ప్రభుత్వం విఫలం చెంది నాణ్యతలేని నకిలీ విత్తనాలు మార్కెట్లో చలామణి





అవుతున్నాయని రైతాంగం తెలియక మోసపోతున్నారని గత సంవత్సరం రాష్ట్రవ్యాప్తంగా సుమారు 6 లక్షల ఎకరాల్లో నాణ్యతలేని విత్తనాలతో రైతులు తీవ్రంగా నష్టపోయారని అలాగే రైతుల పంటల పెట్టుబడి కోసం పంట రుణాలను అందించే విధంగా రుణ ప్రణాళికను సైతం ప్రకటించకపోవడం విడ్డూరంగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న విత్తన కంపెనీలపై కనీస పర్యవేక్షణ లేదన్నారు. రైతుల భూములను పరిశీలించి భూసార పరీక్షలు కూడా చేయకపోవడం అన్యాయం అన్నారు. రాష్ట్రంలో పది లక్షల మంది రైతులు భూ సమస్యలతో ఇబ్బంది పడుతున్న ఇంతవరకు పరిష్కరించలేదన్నారు. ఆత్మహత్య చేసుకున్న రైతు కుటుంబాలకు 5 లక్షల ఎక్స్గ్రేషియా ఇవ్వకపోవడం ఎంతవరకు సమంజసమన్నారు. రెండు లక్షల రుణమాఫీ రైతు భరోసా పేరుతో కాలం వెలదీస్తూ మార్కెట్లో జరిగే దోపిడిని పట్టించుకోకపోవడం ఆందోళనకరమని ఇలాంటి పరిస్థితిలో ప్రస్తుతం వ్యవసాయ సీజన్లో రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యలపై రాష్ట్రవ్యాప్తంగా జూలై 7న మండల డివిజన్ కేంద్రాల్లో ఆందోళనలు చేపట్టాలని నిర్ణయించినట్లు రైతులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం ఇప్పటికైనా రైతులు ఎదుర్కొంటున్న తక్షణ సమస్యలపై కేంద్రీకరించి పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఏఐకెఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎన్ రెడ్డి హంసారెడ్డి కోశాధికారి గుండెబోయిన చంద్రయ్య రాష్ట్ర నాయకులు కుసుంబ బాబురావు ఏపూరి సోమన్న నాగెల్లి కొమురయ్య కుర్ర రవీందర్ గౌడ్ మారం నర్సింహారెడ్డి వక్కల కిషన్ ధీరావత్ మోహన్ నాయక్ ఐతం నాగేష్ పాల్గొన్నారు.

# ఓరియంట్ సిమెంట్ కాలనీలో రక్తదాన శిబిరం ఏర్పాటు

**మంచిర్యాల జిల్లా ప్రతినిధి, జూన్ 23(పిసిడబ్ల్యూ న్యూస్):** మంచిర్యాల జిల్లా కాసిపేట మండలం, దేవాపూర్ ఓరియంట్ సిమెంట్ ( అదాని సిమెంట్ ) కాలనీ లేడీస్ ప్రాంగణంలో ఒకరోజు రక్తదాన శిబిరం ఏర్పాటు. రెడ్ క్రాస్ సొసైటీ సహకారంతో ఏర్పాటు చేస్తున్న ఈ శిబిరాన్ని ఉదయం 9 గంటల నుండి ప్రారంభిస్తారు. థలస్సేమియా, సికిల్ సెల్స్, బ్లడ్ కేన్సర్ వంటి వ్యాధులతో బాధపడుతున్న ఎందరో రోగులకు తరచుగా రక్తం అవసరమవుతుంది.ఈ తరహా అవసరమైన రోగులకు సహాయం చేయాలనే ఉన్నతమైన లక్ష్యంతో, ఒరియంట్ సిమెంట్ లిమిటెడ్ (అదాని సిమెంట్ )లేడీస్ క్లబ్ ప్రాంగణంలో ఉదయం 9.00 గంటల నుండి మహా రక్తదాన శిబిరాన్ని "రెడ్ క్రాస్ సొసైటీ" సహకారంతో ఏర్పాటు చేయనున్నారు.రక్తం అనేది మనుషుల శరీరంలోనే తయారయ్యేది తప్ప బయట ఎక్కడా తయారు చేయలేనిది. ఇది భూమిపై అత్యంత విలువైనది మరియు ఒక మనిషి మాత్రమే మరొకరికి రక్తదానం ద్వారా సహాయపడగలడు.ఈ పుణ్య కార్యక్రమంలో మీ కుటుంబ సభ్యులు మరియు మిత్రులందరినీ తీసుకుని పాల్గొనాలని మనవి. ప్రతి యువత రక్తదానం చేయడం ద్వారా బాధితులకు సహాయపడాలని, మరియు తమ శరీరాన్ని తాజా రక్తంతో పునరుత్తేజితం చేసుకోవాలని కోరుతున్నాము.ఒక యూనిట్ రక్తం ముగ్గురు వ్యక్తులకు జీవాన్ని ఇవ్వగలదు.అందరూ భాగస్వాములై రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేయండి.





# బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశం

**● నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి**

**నర్సంపేట, జూన్ 23 (పీసీడబ్ల్యూ న్యూస్):** చెన్నరావుపేట మండల బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశం తిమ్మరానిపహాడ్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించినారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ చెన్నారావుపేట మండలాన్ని అభివృద్ధి చేసిన ఘనత బీఆర్ఎస్ పార్టీది చెన్నరావుపేట మండలంలోని ప్రతి తండా,గ్రామ అభివృద్ధి కోసం ప్రత్యేక ప్రణాళికతో పనిచేసిన. గెలిచిన ఎమ్మెల్యే తన సొంత మండలానికి 18 నెలల కాలంలో ప్రత్యేకంగా ఎన్ని నిధులు తెచ్చాడో ప్రెస్ మీట్ ద్వారా ప్రజలకు చెప్పాలి.చెన్నారావుపేట మండలంలోని పది తండాలకు బీటీ రోడ్లను 9 కోట్లతో మంజూరు చేస్తే నేడు వాటన్నింటినీ రద్దు చేసిన ఘనత గెలిచిన ఎమ్మెల్యేది.సొంత ఏజెన్సీ కోసం, కాంట్రాక్టర్ పనుల కోసం తండాలకు మంజూరైన బీటీ రోడ్లను రద్దు చేశారు.నేను తెచ్చిన నిధులతోనే గెలిచిన ఎమ్మెల్యే, బీటీ రోడ్ల పనులు చేస్తున్నాడు.నేను మంజూరు చేసిన బ్రిడ్జిలను చెక్ డ్యాములను బీటీ రోడ్లను కమిషన్ల కోసం అమ్ముకుంటున్నారు.చెన్నారావుపేట కాంగ్రెస్ పార్టీ నాయకులు మండల ప్రజలను రాజకీయాల కోసం పదవుల కోసం ఓట్ల కోసం వాడుకుంటున్నారు.నేను ఓటమి చెందినప్పుడు బాధపడలేదు కానీ ఇప్పుడు అభివృద్ధి నిలిచిపోయినందుకు బాధపడుతున్నాను.నాడు నేను శాసనసభ్యుడి గా ఉన్నప్పుడు ముఖ్యమంత్రి కేసీఆర్ ని ఒప్పించి ఇరిగేషన్ మరియు పంచాయతీరాజ్ డిపార్ట్మెంట్ల ద్వారా ప్రత్యేక జీవో నెంబర్ 396 ,20 ద్వారా బ్రిడ్జిల నిర్మాణానికి 35 కోట్లా రూపాయల నిధులు




తీసుకు రావడం జరిగింది.నాడు అసాధ్యం అనుకున్న బ్రిడ్జి నిర్మాణాన్ని మొండి పట్టుదలతో ఇరిగేషన్ డిపార్ట్మెంట్ ద్వారా ఇంటర్ స్టేట్ పర్మిషన్ తీసుకొని హైడ్రాలిక్ క్లియరెన్సతోపాటు అన్ని అనుమతులను తీసుకువచ్చాను.రెండు మండలాలను అనుసంధానం చేస్తూ మూడు వారదుల నిర్మాణానికి పూర్తిస్థాయి అనుమతులు తీసుకువచ్చినా.18 నెలలు గడిచినా కూడా బ్రిడ్జిల్లా పనులు ప్రారంభం కాకపోవడం దురదృష్టకరం.ఈ ప్రాంత ప్రజల దీవెనలతో కేసిఆర్ అసీస్సులతో గెలిచిన అనతి కాలంలోనే ఎన్నడూ లేని విధంగా చెన్నారావుపేట మండలాన్ని, నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసి చూపించినా. పాకాల రంగాయ చెరువు ప్రాజెక్టు, జిల్లాహాస్పిటల్ , మెడికల్ కాలేజ్ , నర్సింగ్ కళాశాల హార్టికల్చర్ రీసెర్చ్ సెంటర్ , ఏస్సీ,ఎస్టీ,బిసి,గురుకుల పాఠశాలలు ,కళాశాలలు ఏర్పాటు చేశాం.చెన్నారావుపేట మండల కేంద్రంలో డబుల్ రోడ్డు సెంట్రల్ లైటింగ్ కు నిధులు,రైతు వేదికలు,గోదాములు, పల్లె దావకానలు, వివిధ గ్రామాలకు డబుల్ రోడ్లు,బీటీ రోడ్లు, సిసి రోడ్లతో పాటు , చెక్ డ్యాం కం..బ్రిడ్జి లాంటి చరిత్రలో నిలిచిపోయే అభివృద్ధి పనులను చేశాం ఎన్నికలు ఎప్పుడు వచ్చినా చెన్నారావుపేట మండల బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు





సిద్ధంగా ఉండాలి.కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికలలో ఇచ్చినా ఆరు గ్యారెంటీలు 420 హామీల పైన ప్రజలు నిలదీయాలి.గ్రామాలలో, తండాలలో జరిగిన అభివృద్ధిని ప్రజలకు వివరించాలి. రైతు భరోసాను ఎన్నికల భరోసాగా మార్చి, సంక్షేమ పథకాల పేరుతో ఎన్నికల్లో లబ్ది పొందాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు చూస్తున్నారు. బిఆర్ఎస్ మండల పార్టీ ఇంచార్జ్, మాజీ జెడ్పిటిసి, మాజీ ఎంపీపీ, మండల పార్టీ నాయకులు, క్లస్టర్ బాధ్యులు , మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, గ్రామ పార్టీ అధ్యక్షులు, అనుబంధ సంఘాల అధ్యక్షులు, మహిళా మరియు యువజన సంఘాల బాధ్యులు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.



## డాక్టర్.శ్యామ ప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివస్ నివాళులు

**జోగులాంబ జూన్ 23 (పిసిడబ్ల్యూ న్యూస్):** డాక్టర్.శ్యామ ప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివస్ సందర్భంగా,నేడు డి.కె.బంగ్లా లో,బిజెపి పట్టణ అధ్యక్షురాలు,రజక జయశ్రీ ఆధ్వర్యంలో, డాక్టర్.శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించిన బిజెపి నాయకులు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా అధ్యక్షులు రామాంజనేయులు మాట్లాడుతూ ఒకే దేశంలో రెండు రాజ్యాంగాలు, రెండు జెండాలు,ఇద్దరు ప్రధానులు ఉండరాదని,ఆర్టికల్ 370,వెంటనే రద్దు చేయాలనే ఉద్యమ క్రమంలో 1953 జూన్ 23వ తేదీన బలిదానం కావడం జరిగిందని తెలిపారు.గొప్ప జాతీయ వాద నాయకుడు,భారతీయ జన్ సంఘ్ వ్యవస్థాపకులు,డా.శ్యామ ప్రసాద్ ముఖర్జీ వర్ధంతి సందర్భంగా ప్రతి బూతులో ఆ మహనీయుడి చిత్ర పటానికి పూల మాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించి,ఆయన కలలు కన్న ఏక్ భారత్ మరియు శ్రేష్ఠ భారత్ ను స్మరించుకోవాల్సిందిగా కోరుతున్నాము అని అన్నారు. భారత ప్రధాని నరేంద్ర మోదీ పిలుపు మేరకు పర్యావరణ పరిరక్షణలో కార్యక్రమంలో భాగంగా ప్రతి పోలింగ్ బూత్ లో 11మొక్కలు నాటాలని అందులో భాగంగా నేడు డి.కె.బంగ్లాలో మొక్కలు నాటడం జరిగింది. బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి రవికుమార్, ఎక్బోటే, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్లు బండల వెంకట రాములు, అక్కల రమాదేవి, జిల్లా ఉపాధ్యక్షుడు రజక నరసింహులు జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షుడు దేవదాసు,రాష్ట్ర ఓబిసి మోర్చా కార్యవర్గ సభ్యుడు అనిల్ , జిల్లాఐటీ సెల్ కన్వీనర్ చిత్తారి కిరణ్,గద్వాల మండల అధ్యక్షుడు శ్రీనివాసులు,పట్టణ ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షుడు డబ్బిలేటి నర్సింహ, బిజెపి సీనియర్ నాయకులు ఢిల్లీవాల కృష్ణ,మోహన్ రెడ్డి,రమేష్ ఉన్నారు.

# కార్పొరేటర్‌తో కలసి పటాన్ చెరువు పర్యటించిన శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్



**● డివిజన్ పరిధిలోని సమస్యల పరిశీలన**

**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి, జూన్ 23 (పిసిడబ్ల్యూ న్యూస్):** శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ హేమంత్ బోర?డే సోమవారం పటాన్చెరు డివిజన్ ను సందర్శించారు. ఈ సందర్భంగా పటాన్చెరువు కార్పోరేటర్ మెట్టు కుమార్ యాదవ్ తో కలిసి డివిజన్ పరిధిలోని పలు కాలనీలలో పర్యటించి స్థానిక సమస్యలను పరిశీలించారు.అనంతరం నిర్వహించిన సమీక్ష సమావేశంలో కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ డివిజన్



పరిధిలోని సమస్యలను, పెండింగులో ఉన్న అభివృద్ధి పనులను జోనల్ కమిషనర్‌కి వివరించారు.భారీ వర్షాలకు డివిజన్ పరిధిలోని ఆల్విన్ కాలనీలో వరద నీరు రోడ్లపై ప్రవహిస్తుండడంతో స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. ఈ సమస్యను పరిష్కరించడానికి కాలనీలో వరద నీరు తరలింపు కొరకు అంతర్గత పైపు లైన్ నిర్మాణం చేపట్టాలని కోరారు.సింఫనీ పార్క్ హోమ్స్ కాలనీలో ఓపెన్ జిమ్ నిర్మాణం చేపట్టాలని కోరారు.పటాన్ చెరువు పట్టణంలోని గాంధీ థీమ్ పార్క్ వద్ద రోడ్డు పక్కన చిరు వ్యాపారులు ఏర్పాటు చేసుకున్న తిను బండారాల షాపులు ఉండడం వల్ల జన సంచారం ఎక్కవగా ఉంటుందని, అలాగే రోడ్లపై ప్రయాణం చేసే వాహన దారులకు,బాటసారులకు ఇబ్బందిగా ఉండటంతో పాటు ప్రమాదాలు కూడా జరుగుతున్నాయని అన్నారు. ఈ సమస్యను నివారించడానికి హైదరాబాద్ నగరంలో నిర్మించినట్లుగా స్ట్రీట్ వెండర్ జోన్ ను నిర్మించినట్లయితే చిరు వ్యాపారులు ఇతరులకు ఇబ్బంది కలగకుండా తమ వ్యాపారం చేసుకుంటారని అలాగే



స్థానిక ప్రజలు కూడా ఆ ప్రత్యేక స్ట్రీట్ వెండర్ జోన్లో తినడానికి వెళతారని విన్నవించడం జరిగింది.మైత్రి క్రికెట్ క్లబ్ ముందు ఉన్నటువంటి సర్కిల్ ను సుందరంగా తీర్చిదిద్దినట్లయితే పట్టణ సుందరీకరణతో పాటు ప్రజలకు మేలు జరుగుతుందని కమిషనర్ ని కోరారు.శాంతి నగర్, శ్రీ కాలనీలకు గాను ఉమ్మడిగా పార్కు నిర్మాణం కోసం ఏకైక స్థలం ఉందని, అక్కడ ప్రజల సౌకర్యార్థం పార్కు నిర్మాణం చేపట్టాలని నిధులు మంజూరు చేసి మరల క్యాన్సల్ అవ్వడంతో పార్కు నిర్మాణం ఆగిపోవడం జరిగింది కాబట్టి మరల పార్కు నిర్మాణం కొరకు నిధులు మంజూరు చేయాలని కోరారు.2కోట్ల 50 లక్షల రూపాయల వ్యయంతో క్రిమిటోరియం నిర్మిస్తే అది ప్రస్తుతానికి అందుబాటులోకి రాక నిరుపయోగంగా ఉందని, చొరవ తీసుకొని క్రిమిటోరియం ప్రజలకు అందుబాటులోకి తేవాలని కోరారు. పటాన్ చెరువు డివిజన్ పరిధిలో దేశంలోని నలువైపుల రాష్ట్రాల నుండి ఉత్తర ప్రదేశ్,బీహార్,మధ్య ప్రదేశ్,ఒరిస్సా,పంజాబ్,కలకత్తా లాంటి రాష్ట్రాల ప్రజలు ఎక్కువగా ఉంటారన్నారు.

## ఎస్‌బిఐ బ్యాంక్ జీవిత బీమా ఆర్థిక భరోసా డబ్బులను కుటుంబానికి అందజేత



**మంథని:జూన్ 23 (పిసిడబ్ల్యూ న్యూస్):** మంథని మండలం గోపాల్ పూర్ గ్రామానికి చెందిన చొప్పరి ఓదెలు ఇటీవల అనారోగ్యం తో మృతి చెందడం జరిగింది. ఆ వ్యక్తి ఎస్ బీఐ బ్యాంకులో రెండు పాలసీలు,స్మార్ట్ స్కాలర్ యాభై వేలు,ప్లాటినం ప్లస్ యాభై వేలు పాలసీలు తీసుకోవడం ద్వారా తన ఫ్యామిలీకి పది లక్షల యాభై వేలు ఇన్సూరెన్స్ డబ్బులను సోమవారం రోజున బ్రాంచ్ మేనేజర్ మురళి,యూనిట్ మేనేజర్ రమేష్ చేతుల మీదుగా అతని భార్య కి ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో లైఫ్ అడ్వైజర్ లు కడియాల వేణు, మోతురి నాగరాజు,కొంతం రమేష్, కోడూరి వెంకటేష్,మెడగోని వెంకటేష్, మేకల రాంచందర్, గొబ్బూరి వంశీ,అశోక్, రాజమల్లయ్య, శ్రావణ్, రవి తదితరులు పాల్గొనడం జరిగింది..

# తెలంగాణ అవుట్‌డోర్ మీడియాకు మద్దతు ఇవ్వండి

**● ఎమ్మెల్సీ మల్లన్నతో కీలక అంశాలను చర్చించిన టోమో ప్రతినిధులు**

**హైదరాబాద్, జూన్ 23 (పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ అవుట్‌డోర్ మీడియా ఓనర్స్ అసోసియేషన్(టోమో) ఎదుర్కొంటున్న ప్రధాన సవాళ్లను, తెలంగాణ రాష్ట్రంలో ఓఓహెచ్ పరిశ్రమ ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించే దిశగా సహాయం చేయాలని కోరుతూ సోమవారం టోమో జనరల్ సెక్రటరీ కె.రమేష్, జాయింట్ సెక్రటరీ ఎస్.మధు, ట్రెజరర్ డి.విష్ణు వర్ధన్, ఎగ్జిక్యూటివ్ సభ్యుడు కె.మహేష్, ఎగ్జిక్యూటివ్ సభ్యుడు టి.రాజు, మెంబర్ సనత్, ఇతర సభ్యులు ఎమ్మెల్సీ మల్లన్నను కలిసి విజ్ఞప్తి చేశారు. ప్రతి ప్రభుత్వం, ప్రభుత్వ పథకానికి మద్దతు ఇస్తూ, సామాన్యుల చెంతకు అవి చేరుకోవడానికి టోమో సంవత్సరంలో 365 రోజులు 24/7 కనీస ఖర్చుతో మద్దతు అందిస్తుందన్నారు. టోమో అసోసియేషన్ సభ్యులను కలవడం, వారితో అభిప్రాయాలను పంచుకోవడం చాలా ఆనందంగా ఉందన్నారు. మన ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయడంలో బహిరంగ మీడియా పరిశ్రమకు సంబంధించిన సమస్యలపై టోమోతో కలిసి పనిచేయడానికి ఎదురుచూస్తున్నానని ఎంఎల్సీ మల్లన్న అన్నారు. టోమో జనరల్ సెక్రటరీ రమేష్ మాట్లాడుతూ సార్వత్రిక కొవిడ్ 19 లాక్‌డౌన్ ప్రారంభంలో మునుపటి బిఆర్ఎస్ ప్రభుత్వం వారికి మాత్రమే బాగా తెలిసిన కారణాల వల్ల, 2, 3 ప్రకటనల ఏజెన్సీలకు ఆయాచితంగా అనుకూలంగా ఉండటానికి జిహెచ్ఎంసి పరిమితుల్లో మాత్రమే వర్తించే జీవో ఎంఎస్



నెం.68ని 23-04-2020 తేదీన విడుదల చేసిందన్నారు. ఈ జీవో ఇప్పటికే ఉన్న యూనిపోల్స్, హోర్డింగ్‌ల కోసం 15 అడుగుల గరిష్ట ఎత్తు నిబంధన విధించటంతో పాటుగా అనేక కొత్త, అమలు చేయలేని పరిమితులను గతంలో అనుమతించబడిన 80 అడుగుల ఎత్తుతో పాటు అనేక ఇతర అమలు చేయలేని పరిమితులను హోర్డింగ్స్ కు విధించారన్నారు. జీవో నిబంధనలు, షరతులను అమలులోకి వచ్చిన తర్వాత, జిహెచ్ఎంసి పరిమితులలోని అన్ని హోర్డింగ్‌లు, యూనిపోల్స్ అక్కడ తొలగించబడ్డాయన్నారు. దీని ద్వారా 50,000 పైగా కుటుంబాల జీవనోపాధి, ఉద్యోగాలను(ప్రత్యక్షంగా, పరోక్షంగా) లాక్కోవడం జరిగిందన్నారు. అంతే కాకుండా వందలాది ఏజెన్సీల

కు ఆర్థిక నష్టాలు కలిగించిందన్నారు. దీనితో అవి దివాలా తీయడం జరిగిందని, అంతే కాకుండా జిహెచ్ఎంసికి ప్రకటనల రుసుములో కోట్లాది రూపాయల నష్టాన్ని కూడా కలిగించిందన్నారు. బహిరంగ ప్రకటనల ఏజెన్సీలు హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్‌లో భాగం. 'తెలుగు మహా సభలు' ప్రతిష్టాత్మక కార్యక్రమంలో ముఖ్య అతిథిగా భారత రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ తనను స్వాగతిస్తూ హోర్డింగ్ ఏజెన్సీలు ఏర్పాటు చేసిన హోర్డింగ్ లకు ఆయన కృతజ్ఞతలు తెలిపారని గుర్తు చేశారు. హైటెక్స్‌లో జరిగిన మరో అంతర్జాతీయ కార్యక్రమం జీఈఎస్ 2017కు ముఖ్య అతిథి యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికా అధ్యక్షుడి గౌరవ సలహాదారు ఇవాంకా ట్రంప్ ను స్వాగతిస్తూ హోర్డింగ్ ఏజెన్సీలు నగరం అంతటా స్వాగత హోర్డింగ్‌లను ప్రదర్శించా యని తెలిపారు. దీనిని తెలంగాణ ప్రభుత్వం, గ్లోబల్ మీడియా కూడా ప్రశంసించిందని అన్నారు. తమను వ్యాపారం చేయడానికి అనుమతించాలని కోరారు. నిర్మాణం, ప్రజల భద్రతకు తాము ఎల్లప్పుడూ ప్రాధాన్యత ఇస్తామన్నారు. ప్రభుత్వం కొత్త విధానాన్ని రూపొందించి తమను వ్యాపారం చేయడానికి అనుమతిస్తే ప్రభుత్వానికి 200-225 కోట్లకు పైగా ఆదాయం వస్తుందన్నారు. జిహెచ్ఎంసి, ఎంఎ, యుడి శాఖల పరిధిలోని జోనల్ కమిషనర్ స్థాయిలో అనుమతులు ఉండాలని అభ్యర్థించారు.

## గ్రామ సమస్యలపై జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రం



**మహా ముత్తారం,జూన్ 23 (పిసిడబ్ల్యూ న్యూస్):** మండలానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు బోర్లగూడెంలోని హనుమాన్ నగర్ ప్రజల సమస్యలను పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు. కరెంటు లేక చీకట్లో అలమటిస్తున్నారు. కరెంటు సమస్యను తీర్చాలని, వచ్చే రోజులు వర్షాకాలంలో త్రాగునీటి సమస్యల వల్ల వచ్చే అనారోగ్య రాకుండా త్రాగునీటి సమస్యను తీర్చాలని, అదేవిధంగా అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు వచ్చే విధంగా సహకరించాలని కలెక్టర్ ను కోరారు. హనుమాన్ నగర్ లో రోడ్లు లేక ప్రజలు రాత్రి నిత్యవసరాలకి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ప్రభుత్వం సిసి రోడ్డు మంజూరు చేసి సహకరించాలని కోరారు. బోర్లగూడెం గ్రామ పంచాయతీకి సంబంధించి ఇంకా పలు సమస్యలను జిల్లా కలెక్టర్ కు విన్నవించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎలక్షన్ క్యాంపెనింగ్ జాయింట్ కన్వీనర్ ఇనుకొండ వెంకటరెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి తూటి భాస్కర్ రెడ్డి, నర్సింగాపూర్ మాజీ సర్పంచ్ లక్కిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు అట్టెం రమేష్ పాల్గొన్నారు.

# చమురు కష్టాలు తప్పవా

పశ్చిమాసియా పరిస్థితులు దిగజారుతున్నాయి. ఇరాన్‌పై అమెరికా వైమానిక దాడి తరవాత ఉద్రిక్తతలు మరింతగా పెరిగాయి. ఇజ్రాయిల్ చేస్తున్న దాడులకు అమెరికా తోడు కావడంతో ఆజ్యం పోసినట్లు అయ్యింది. దీంతో ఇరాన్ చూస్తూ ఊరుకుంటుందని అనుకోవడానికి లేదు. తన సార్వభౌమాధికారాన్ని కాపాడుకునే ప్రయత్నంలో అది ఎంతకైనా తెగించవచ్చు. ఈ క్రమంలో చమురు రవాణా, ధరలపై ఆందోళన కలుగుతోంది. ఇరాన్‌పై అమెరికా దాడులు, హార్ముజ్ జలసంధి మూసివేత హెచ్చరికలు ఆసియా మార్కెట్‌లపై తీవ్ర ప్రభావం చూపిస్తున్నాయి. సోమవారం ముడి చమురు ధరలు 2 శాతానికి పైగా పెరిగి ఐదు నెలల గరిష్ఠాన్ని తాకాయి. ఇరాన్ ప్రతీకార చర్యలపై ఆందోళనలు పతాకస్థాయికి చేరడంతో మార్కెట్లు తీవ్ర ఒడిదుడుకులకు లోనవుతున్నాయి. ఈ క్రమంలో ఇజ్రాయిల్ తన దాడులను కొనసాగిస్తూనే ఉంది. అలాగే ఇరాన్ హెచ్చరికలతో అమెరికాలోని పలు నగరాల్లో అప్రమత్త హెచ్చరికలు చేశారు. దీంతో ఎప్పుడు ఏం జరుగుతుందో అన్న ఆందోళన నెలకొంది. ఈ యుద్ధం సంగతి ఎలా ఉన్నా, ఇది ఇలాగే కొనసాగితే మాత్రం చమురు దిగుమతులతో భారత్ కుదేలవుతుందన్న ఆందోళన నెలకొంది. హార్ముజ్ జలసంధి మూసేస్తారన్న ఆందోళనల నడుమ ముడి చమురు ధరలకు రెక్కలొచ్చాయి. ప్రపంచవ్యాప్తంగా స్టాక్ మార్కెట్‌లు ఒడిదుడుకులకు లోనవుతున్నాయి. అసలు హార్ముజ్ జలసంధి మూసేస్తారా.. ఆ పరిస్థితి తలెత్తితే భారత్‌పై ప్రభావమెంత అనే చర్చలు మొదలయ్యాయి. ఇంధన రంగ నిపుణులు, పరిశీలకులు చెప్పిన దాని ప్రకారం, భారత్ ప్రస్తుతం మధ్య ప్రాచ్యం నుంచే కాకుండా రష్యా, యూఎస్, బ్రెజిల్ నుంచి కూడా చమురును దిగుమతి చేసుకుంటోంది. అనుకోని అవాంతరాలు తలెత్తిన సందర్భాల్లో ఈ దేశాల దిగుమతులతో చమురు లోటును భర్తీ




చేసుకునేందుకు ఏర్పాట్లు చేసుకుంది. ప్రస్తుతం ప్రపంచంలో చమురు దిగుమతి, వినియోగంలో భారత్ మూడోస్థానంలో ఉంది. భారత ఇంధన అవసరాల్లో 90 శాతం దిగుమతుల ద్వారానే తీరుతున్నాయి. ఇందులో 40 శాతం మధ్య ప్రాచ్య దేశాల నుంచే అందుతోంది. ఇదంతా హార్ముజ్ జలసంధి మీదుగా భారత్‌కు చేరుతోంది. దిగుమతి చేసుకునే 5.1 మిలియన్ బ్యారెళ్ల ముడి చమురును భారత్ స్వదేశీ రిఫనరీల్లో పెట్రోల్, డీజిల్‌గా శుద్ధి చేసి ప్రజలకు పంపిణీ చేస్తోంది. ఇక మధ్యప్రాచ్యంలో ఉద్రిక్తతలు మొదలైన నేపథ్యంలో భారత్ రష్యా నుంచి చమురు దిగుమతులను పెంచింది. సౌదీ, ఇరాక్ నుంచి వస్తున్న దిగుమతులతో సమానంగా రష్యా నుంచి ముడి చమురు తెచ్చుకుంటోంది. ప్రస్తుతం రోజుకు 2.1 నుంచి 2.2 మిలియన్ బ్యారెళ్ల రష్యా చమురు భారత్‌కు వస్తోంది. మొత్తం చమురు దిగుమతుల్లో ఇది 35 శాతం. రష్యా–ఉక్రెయిన్ యుద్ధం మొదలుకాక మునుపు భారత్ మధ్య ప్రాచ్య దేశాల నుంచే చమురును ఎక్కువగా దిగుమతి చేసుకునేది. ఆ తరువాత దిగుమతుల్లో రష్యా వాటా పెరిగింది. అమెరికా ఆంక్షలు, ఐరోపాలో రష్యా ముడి చమురుకు డిమాండ్ తగ్గడం భారత్‌కు కలసి వచ్చింది. మార్కెట్‌లో తక్కువ ధరకే లభిస్తున్న రష్యా ముడి చమురు దిగుమతులను భారత్ క్రమంగా పెంచుకుంది. ఒకప్పుడు 1 శాతానికి కంటే తక్కువగా ఉన్న రష్యా చమురు దిగుమతులు ప్రస్తుతం దాదాపు 40 శాతానికి చేరుకున్నాయని ఇంధనరంగ నిపుణులు చెబుతున్నారు. అమెరికా చమురు దిగుమతులను కూడా భారత్ పెంచుతోంది. నెల వ్యవధిలోనే అమెరికా దిగుమతులు రోజుకు 2.80 లక్షల బ్యారెళ్ల నుంచి 4.93 లక్షల బ్యారెళ్లకు చేరుకున్నాయి. భారత్ సహజ వాయువును ఖతర్ నుంచి అధికంగా దిగుమతి చేసుకుంటోంది. అయితే, ఇవి హార్ముజ్ మీదుగా కాకుండా మరో మార్గంలో భారత్‌కు చేరుతున్నాయి. సహజవాయువును భారత్‌కు సరఫరా చేసే ఆస్ట్రేలియా, రష్యా, యూఎస్ కూడా హార్ముజ్ మార్గాన్ని వినియోగించవు. ఇంధన కొరతను తీర్చుకునేందుకు భారత్ తన వద్ద ఉన్న వ్యూహాత్మక చమురు నిల్వలను వాడుకునే అవకాశం కూడా ఉంది. పది రోజుల దిగుమతులతో సమానమైన ఇంధన నిల్వలు ప్రస్తుతం దేశంలో ఉన్నాయి. పరిస్థితి నుంచి గట్టెక్కేందుకు అమెరికా, బ్రెజిల్ వంటి దేశాల నుంచి దిగుమతులు పెంచుకునే అవకాశం కూడా ఉందని ఇంధనరంగ నిపుణులు చెబుతున్నారు. హార్ముజ్ జలసంధిని మూసివేస్తామని ఇరాన్ హెచ్చరించడంతో ముడి ఇంధన ధరలకు ఒక్కసారిగా రెక్కలొచ్చాయి. సోమవారం ధరల్లో ఏకంగా 2.8 శాతం పెరుగుదల కనిపించింది. తాజా ట్రేడింగ్‌లో యూఎస్ క్రూడ్ ఆయిల్ బ్యారెల్ (ముడి చమురు) ధర 2.8 శాతం మేర పెరిగి 75.98 డాలర్లు చేరుకుంది. బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 79.12 డాలర్లు చేరింది. యుద్ధ భయాలు కరెన్సీ మార్కెట్‌లనూ తీవ్ర ఒడిదుడుకులకు లోను చేశాయి. జపాన్ యెన్‌తో పోలిస్తే అమెరికా డాలర్ మారకం విలువ 0.25 శాతం పెరిగింది. ఇక యూరో మారకం విలువ డాలర్‌తో పోలిస్తే 0.33 శాతం మేర తగ్గింది. కమోడిటీ మార్కెట్‌లో ఔన్స్ బంగారం ధర 0.1 శాతం తగ్గి 3363 డాలర్ల వద్ద కొనసాగుతోంది. ఈ అనిశ్చితిని అమెరికా మార్కెట్లు కొంత తట్టుకున్నట్టే కనిపించాయి. ఎస్ అండ్ పీ ఫ్యుచర్స్ 0.5 శాతం మేర తగ్గగా నాస్‌డాక్ 0.6 మేర నష్టాల్లో ఉంది. ఇక టోక్యో నిక్కీ ఇండెక్స్ 0.6 శాతం మేర, సియోల్ 1.4 శాతం మేర నష్టాల్లో ఉన్నాయి. సిడ్నీ సూచీ కూడా 0.7 నష్టాల్లో పడిపోయింది. ఐరోపాలో యూరోస్టాక్స్ 50 ఫ్యూచర్స్ కూడా 0.7 శాతం నష్టాల్లో ఉన్నాయి. ఎఫ్‌టీఎస్ఈ 0.5 శాతం మేర, డాక్స్ ఫ్యూచర్స్ 0.7 శాతం మేర నష్టాన్ని చవిచూసాయి. మధ్యప్రాచ్యంలో ఉద్రిక్తతల నేపథ్యంలో ముడి చమురు ధరలు ఇప్పటివరకూ 76 శాతం మేర పెరిగాయని జేపీ మోర్గన్ ఎనలిస్టులు చెబుతున్నారు. అయితే, హార్ముజ్ జలసంధి మూసివేత జరిగితే బ్రెంట్ క్రూడ్ ఆయిల్ ధర 100 డాలర్లకు ఎగబాకినా ఆశ్చర్యపోనక్కర్లేదని కొందరు పరిశీలకులు వ్యాఖ్యానిస్తున్నారు. అయితే యుద్ధం ఎక్కువ కాలం కొనసాగితే అన్ని రకాలుగా భారత్‌కు తీవ్ర ఆర్థిక నష్టాన్ని కలుగ చేస్తుందని నిపుణులు హెచ్చరిస్తున్నాయి.

---

# ఇరాన్‌పై దాడులకు అమెరికాలో నిరసనలు



- ప్రజలు రోడ్లమీదకు వచ్చి ఆందోళనలు
- ఇరాన్ హెచ్చరికలలో పలు నగరాల్లో అప్రమత్తం

**వాషింగ్టన్,జూన్ 23:** ఇజ్రాయెల్‌కు మద్దతుగా.. ఇరాన్‌లోని కీలక అణు స్థావరాలపై అమెరికా వైమానిక దాడులు నిర్వహించడం పట్ల ఆ దేశ ప్రజల్లో తీవ్ర నిరసన వ్యక్తమవుతోంది. ఆ క్రమంలో సోమవారం యూఎస్‌లోని బోస్టన్, వాషింగ్టన్, న్యూయార్క్ తదితర నగరాల్లో ప్రజలు రహదారులపైకి స్వచ్ఛందంగా తరలి వచ్చి ఆందోళనలు చేపట్టారు. ఆ క్రమంలో ఈ యుద్ధంలో ఇజ్రాయెల్‌కు అమెరికా మద్దతు ఇవ్వవద్దని.. ఇరాన్‌ను వదిలి పెట్టాలంటూ వారు ప్లకార్డులు చేత పట్టి బిగ్గరగా నినాదాలు చేశారు. రాన్‌తో ఉన్న వివాదాన్ని సైతం నిరోధించాలని ఈ సందర్భంగా అమెరికాను వారు కోరారు. అలాగే ఇజ్రాయెల్‌కు మద్దతు ఇవ్వడం మానేయాలని అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌కు సూచించారు. అదే విధంగా ఇరాన్‌తో యూదు దేశం వివాదంలో ఇకపై అమెరికాకు ఎటువంటి ప్రమేయం ఉండకూడదని వారు స్పష్టం చేశారు. అందు కోసం ప్రదర్శనకారులు బ్యానర్లు పట్టుకుని యుద్ధానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. దీనికి సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. ఆదివారం ఇరాన్‌లోని మూడు కీలక అణు స్థావరాలపై అమెరికా వైమానిక దాడులు నిర్వహించింది. ఈ నేపథ్యంలో ఇరాన్‌ను వదిలేయాలంటూ అమెరికాకు ఆ దేశ ప్రజలు సూచించారు. బోస్టన్, చికాగోలోని పలు కీలక ప్రదేశాలతో పాటు వాషింగ్టన్ డీసీలోని అధ్యక్ష భవనం వైట్ హౌస్, న్యూయార్క్‌లోని టైమ్ స్క్వేర్ ఎదుట ప్రజలు ఈ ఆందోళనలు చేపట్టారు. మరోవైపు ప్రజలు ఆందోళనలకు దిగడంతో పలు నగరాల్లో ప్రభుత్వం హై అలర్ట్ ప్రకటించింది. ఈ నేపథ్యంలో సంస్కృతిక, మతపరమైన, దౌత్య కార్యాలయల వద్ద భారీగా భద్రతా బలగాలను మోహరించారు. ఒకోవైపు అమెరికా వైమానిక దాడులపై ఐక్యరాజ్యసమితిలోని ఇరాన్ రాయబారి అమిర్ ఇర్వానీ స్పందారు. ఆ క్రమంలో అమెరికాపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ యుద్ధంలో జోక్యం చేసుకోవద్దని చెప్పినా.. తమ మాటను అమెరికా పెడ చెవిన పెట్టిందని పేర్కొన్నారు. అమెరికాపై ఎప్పుడు.. ఎలాంటి చర్యలు తీసుకోవాలనేది సైన్యం చూసుకుంటుందని ఇర్వానీ స్పష్టం చేశారు. అంతకు ముందు ఇరానీ సుప్రీం కమాండర్ ఖమేనీ మాట్లాడుతూ.. ఇజ్రాయెల్‌పై నిప్పులు చెరిగారు. కానీ ఇరాన్‌లోని అణు స్థావరాలపై వైమానిక దాడులు చేసిన అమెరికాను ఒక్క మాట అనకపోవడం గమనార్హం. ఇరాన్‌లో కీలక అణు స్థావరాలపై అమెరికా వైమానిక దాడులు చేసింది. ఈ నేపథ్యంలో ఇరాన్ స్పందించింది. ఈ దాడులతో దౌత్య సంబంధాలను అమెరికా నాశనం చేస్తుందంటూ ఐక్యరాజ్యసమితిలోని ఇరాన్ రాయబారి అమిర్ సయ్యద్ ఇర్వానీ మండిపడ్డారు. అయితే అమెరికా వ్యవహారాన్ని ఎప్పుడు ఏం చేయాలనేది తమ దేశ సైన్యం చూసుకుంటుందని ఇర్వానీ స్పష్టం చేశారు. అందుకు సంబంధించిన చర్యలు చేపడుతుందని వివరించారు. ఆదివారం ఇరాన్‌లోని ముఖ్య అణు స్థావరాలు.. ఫోర్డో, నటాంజ్, ఇస్ఫహాన్‌పై అమెరికా వైమానిక దాడులు నిర్వహించింది. ఈ నేపథ్యంలో ఐక్యరాజ్యసమితిలోని భద్రతా మండలి అత్యవసర సమావేశం నిర్వహించింది. ఈ సందర్భంగా అంతర్జాతీయంగా శాంతి, భద్రతలకు పొంచి ఉన్న ముప్పు అనే అంశంపై చర్చించింది. ఈ సందర్భంగా ఇరాన్ రాయబారి అమిర్ సయ్యద్ ఇర్వానీ మాట్లాడుతూ.. ఈ యుద్ధంలో జోక్యం చేసుకోవద్దంటూ అమెరికాను పదే పదే తాము సూచించినట్లు వివరించారు. జూన్ 13, జూన్ 21వ తేదీల్లో ఇరాన్‌పై ఇజ్రాయెల్, యూఎస్ నిర్వహించిన దాడులను ఈ సందర్భంగా ఇర్వానీ ఖండించారు. ఈ రెండు దేశాలు అంతర్జాతీయ చట్టాలను అతిక్రమించాయని మండిపడ్డారు. యూఎస్, బ్రిటన్, ఫ్రాన్స్‌తోపాటు యూరోపియన్ యూనియన్‌లు రాజకీయ, చట్టవిరుద్ధంగా ప్రేరేపించిన చర్యల ఫలితంగా అవి జరిగాయని పేర్కొన్నారు. దౌత్య మార్గాలను ఇజ్రాయెల్ నాశనం చేస్తుందని విమర్శించారు. దౌత్యాన్ని నాశనం చేయాలని ఆ దేశం కంకణం కట్టుకుందంటూ ఇజ్రాయెల్‌పై ఇర్వానీ నిప్పులు చెరిగారు. ఈ సందర్భంగా ఇజ్రాయెల్ ప్రధాని బెంజమెన్ నెతన్యాహు, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అనుసరిస్తున్న వైఖరిపై ఇర్వానీ ఆగ్రహం వ్యక్తం చేశారు. దౌత్య సంబంధాలును అమెరికా నాశనం చేయాలని నిర్ణయించుకుందని గత వారం పలు యూరోపియన్ సభ్య దేశాలతో ఇరాన్ విదేశీ వ్యవహారాల శాఖ మంత్రి జరిపిన చర్చల్లో స్పష్టమైందని తెలిపారు. అలాంటి వేళ.. ఈ పరిస్థితిని ముగింపు ఎక్కడని ఇర్వానీ ఈ సందర్భంగా ప్రశ్నించారు.

---

# ఆటిజంపై జన్యువుల ప్రభావం

ఆటిజం స్పెక్ట్రమ్ డిజార్డర్ అనేది మెదడు అభివృద్ధిలో తేడాల వల్ల కలిగే ఒక రుగ్మత. దీనిని సాధారణంగా మందబుద్ధి అని అంటారు. ఈ రుగ్మత ఉన్న వ్యక్తులు తోటివారితో కలసిమెలసి ఉండకుండా ఒంటరిగా ఉంటుంటారు. తల్లి కడుపులో బిడ్డ ఉన్నప్పటి దశలోనే ఈ ఆటిజం లక్షణాలు సంక్రమిస్తుంటాయి. శిశువు మెదడులో నాడీ కణాల ఉత్పత్తి, వీటి మధ్య సమాచార ప్రసారంలో లోపాలు ఆటిజంకు కారణమవుతున్నాయి. ఆటిజం బారిన పడినవారు సామాజిక సంబంధాలు, ప్రవర్తన, కమ్యూనికేషన్‌లో సమస్యలను ఎదుర్కొంటుంటారు. సామాజిక సూచనలను అర్థం చేసుకోలేరు. ఒకే పనిని పదేపదే చేయడం, కొన్ని వస్తువుల పైనే ఎక్కువ ఆసక్తి చూపడం, కదలికల్లో ఇబ్బంది ఇవన్నీ ఆటిజం లక్షణాలు. శబ్దాలు, వెలుతురు, తాకిడికి భరించలేని సున్నితత్వం. మాట్లాడడం, నడవడం లేదా ఇతర ముఖ్యమైన నైపుణ్యాలు నేర్చుకోవడంలో ఆలస్యం చేస్తుంటారు. ఇటీవల పరిశోధనలో జన్యుపరమైన అంశాలు, పర్యావరణ అంశాలు సంయుక్తంగా ఆటిజంపై ప్రభావం చూపిస్తుంటాయని వెల్లడైంది. ఈ లక్షణాలకు మూలకారణమైన జన్యువులు ఏమిటో తెలుసుకోడానికి పరిశోధనలు చేపట్టగా వాయు కాలుష్యం వంటి పర్యావరణ అంశాలు, తల్లి ఆరోగ్యం ఇవన్నీ జన్యువులతో అనుసంధానమవుతాయని తేలింది. ఆటిస్టిక్ లక్షణాలున్న వారికి, ఆ లక్షణాలు లేనివారికి మెదడు అభివృద్ధిలో తేడాలు కనిపిస్తున్నట్టు పరిశోధకులు తెలుసుకున్నారు. కొన్ని అధ్యయనాలు ఆటిజం బాధితుల్లో మెదడు విపరీతంగా పెరగడం, కార్టికల్ వ్యత్యాసాలను కనుగొన్నాయి. కార్టికల్ వ్యత్యాసాలు అంటే పట్టకట్టు వ్యత్యాసాలు లేదా వల్కల వ్యత్యాసాలు అని చెప్పవచ్చు. ఇది మెదడు బయటిపొర (కార్టెక్స్)లోని నిర్మాణంలో లేదా మందంలో ఉండే తేడాలను సూచిస్తుంది. ఈ వ్యత్యాసాలు, ప్రవర్తన, అభిజ్ఞ సామర్థ్యాలలో తేడాలకు దారితీస్తుంది. కొత్త జన్యువులు, జన్యువుల్లో భేదాలు, అరుదైన ఉత్పరివర్తనాలు, సాధారణ మార్పులు ఆటిజం లక్షణాలతో అనుసంధానమవుతాయని పరిశోధకులు గుర్తించారు. అలాగే నిర్దిష్టమైన ప్రొటీన్లు ఆటిజంతో కలిసి మెదడులోని ఇతర మాలిక్యూల్స్‌తో అనుసంధానమవుతాయని తెలుసుకున్నారు. ఉదాహరణకు జన్యుమార్పు వల్ల సంక్రమించే మైయోటోనిక్ డిస్ట్రోఫీ (డిఎం1)కూడా మెదడు అభివృద్ధిపై ప్రభావం చూపించి ఆటిజం వంటి లక్షణాలకు దారితీస్తుంది. మయోటోనిక్ డిస్ట్రోఫీ అంటే వారసత్వంగా వచ్చే రుగ్మత. ఇది కండరాల క్షీణత, బలహీనతకు కారణమవుతుంది. దీనినే కండరాల క్షీణత వ్యాధి అని అంటారు. ఆటిజంపై వాయు కాలుష్యం వంటి పర్యావరణ ప్రభావాలపై, గర్భస్రావ సమయంలో తల్లి ఆరోగ్యం ప్రభావంపై కూడా పరిశోధనలు జరిగాయి. దీనివల్ల ఆటిజం రిస్కు ఎక్కువవుతుందని తేలింది. గర్భిణిపై అత్యధిక స్థాయిల వాయు కాలుష్యం ప్రభావం చూపిస్తుందని తేలింది. ముఖ్యంగా మూడో నెల గర్భిణిపై వాయుకాలుష్య ప్రభావం తీవ్రంగా ఉంటే పుట్టిన బిడ్డకు ఆ తరువాత ఆటిజం లక్షణాలు బయటపడతాయని పరిశోధకులు చెబుతున్నారు. ఆటిజం ఉన్న వ్యక్తుల్లో మెదడు అభివృద్ధిలో కార్టికల్ దళసరి, విపరీతంగా పెరగడం, మెదడు నెట్‌వర్క్‌లో తేడాలు కనిపించాయి. ఆటిజం లేని వారితో పోలిస్తే ఆటిజం ఉన్న బాలికల్లో మూడేళ్ల వయసులో మెదడులోని కార్టెక్స్ చాలా దళసరిగా ఉండడం కనిపించింది. ఆటిజం ఉన్న మహిళల్లో వారి బాల్యంలోనే కార్టికల్ సన్నబడడం వేగంగా ఉంటోందని పరిశోధకులు గుర్తించారు. శస్త్ర చికిత్సల అవసరం లేకుండా మెదడును చైతన్యపర్చడం, ప్రెజర్ చాంబర్ థెరపీ అంటే హైపర్‌బారిక్ ఆక్సిజన్ థెరపీ (శుద్ధియైన ఆక్సిజన్‌ను ఒత్తిడిగదిలో పీలుస్తుండడంతో రక్తంలో ఆక్సిజన్ శాతాన్ని పెంపొందించడం) వంటి నూతన చికిత్సలను, ఆవిష్కరణ పద్ధతులను పరిశోధకులు ఇప్పుడు ముందుకు తెస్తున్నారు. బిడ్డ దశలోనే ఆటిజం లక్షణాలను కనుగొనడానికి ఎం చాట్ ఆర్/ఎఫ్ వంటి సమర్థవంతమైన స్క్రీనింగ్ పరికరాలను అధ్యయనంలో ప్రవేశపెట్టారు. ఆటిజం పెరగడానికి జన్యువులు, పర్యావరణ అంశాల మధ్య సమస్యలతో కూడిన పరస్పర చర్యలు ముడిపడి ఉన్నాయని పరిశోధన వెల్లడించింది. ఆటిజం పూర్తిగా నయమయ్యేది కాకపోయినా, తగిన సమయంలో చికిత్స అందిస్తే ఆటిజం పిల్లలు మామూలుగా ఎదిగే అవకాశం కలుగుతుందని వైద్యులు సూచిస్తున్నారు. ఇప్పుడు ప్రపంచ వ్యాప్తంగా ప్రతి 42 మంది పిల్లల్లో ఒకరికి ఆటిజం సంక్రమిస్తోందని సర్వేలు చెబుతుండగా మన దేశంలో ప్రతి 68 మంది పిల్లల్లో ఒకరు దీని బారినపడుతున్నారని ఇండియన్ జర్నల్ ఆఫ్ పీడియాట్రిక్స్ పత్రికలో అధ్యయనం వెలువడింది. ఆటిజం ఎందుకు వస్తుందో ఏయే అంశాలు దోహదం చేస్తున్నాయో ప్రపంచ వ్యాప్తంగా అధ్యయనాలు సాగుతున్నాయి. పుట్టిన తర్వాత రెండేళ్ల వయసులో పాత నాడీ కణాలకు బదులుగా కొత్త కణాలు వచ్చి చేరేటప్పుడు క్రమపద్ధతి లేకపోవడం కూడా కారణం కావచ్చునని భావిస్తున్నారు. అయితే ఆటిజంలో జన్యు, పర్యావరణ అంశాల ప్రభావమే ఎక్కువ అని పరిశోధకులు స్పష్టం చేస్తున్నారు. 700 కంటే ఎక్కువ జన్యువులు ఆటిజంతో సంబంధం కలిగి ఉన్నాయి. క్రోమోజోమల్ మైక్రోఅరే, తర్వాతి తరం సీక్వెన్సింగ్ వంటి జన్యు పరీక్షలను ఉపయోగించి జన్యుపరమైన కారణాలను నిర్ధారించవచ్చు. ఇది ప్రారంభ చికిత్సలోనే వ్యాధి భవిష్యత్‌ను అంచనా వేయడంలో సాయపడుతుంది. ఆటిజం జన్యుపరమైన కారణాలను నిర్ధారించడానికి ప్రస్తుతం ఎన్నో పరీక్షలు అందుబాటులో ఉన్నాయి. అబ్బాయిలకి ఫ్రెగైల్ అండ్ టెస్టింగ్ సిఫార్సు చేస్తుంటారు. కొంతమంది అమ్మాయిల్లో ఎంఇసిపి2 జన్యువుల్లో మార్పులను ఆ జన్యు పరీక్ష గుర్తించ గలుగుతుంది. ఆటిజంకు కారణమయ్యే జన్యువులను తొలగించడం, నకిలీలను గుర్తించడం వంటి చర్యలను క్రోమోజోమల్ మైక్రోఅరే పరీక్షలు చేపడతాయి. పసిపిల్లల్లో ఆటిజంను ముందుగా గుర్తించడానికి ఎంచాట్, త్రివేంద్రం ఆటిజం బిహేవియరల్ చెక్‌లిస్ట్ (టిఎబిసి), సోషల్ కమ్యూనికేషన్ క్వశ్చనేర్ వంటి స్క్రీనింగ్ సాధనాలను వాడవచ్చు. డిఎస్ఎం 5 వంటి మార్గదర్శకాలు, ఆటిజం డయాగ్నోస్టిక్ అబ్జర్వేషన్ షెడ్యూల్, ఇండియన్ స్కేల్ ఫర్ ది అసెస్‌మెంట్ ఆఫ్ ఆటిజం వంటి సాధనాలు ఆటిజం సమస్యను గుర్తించడానికి ఉపయోగపడతాయి. **డా. బి. రామకృష్ణ 99599 32323**



# అందాల ఇస్మార్ట్ బటర్‌ఫ్లై



ఇస్మార్ట్ శంకర్ సినిమాతో సక్సెస్‌ను తన ఖాతాలో వేసుకున్న ముద్దుగుమ్మ నభా నటేష్ ఈ మధ్య కాలంలో కాస్త స్లో అయింది. గత ఏడాది 'డార్లింగ్' అనే వెబ్ మూవీతో వచ్చింది. ఆ సినిమా ఆశించిన స్థాయిలో ఆకట్టుకోలేక పోయింది. ప్రస్తుతానికి ఈమె పెద్దగా సినిమాలు ఏమీ చేయడం లేదు. ఒకటి రెండు సినిమాలు చర్చల దశలో ఉన్నాయని తెలుస్తోంది. ఆ సినిమాలు ఎప్పటికి కన్ఫర్మ్ అయ్యేది క్లారిటీ లేదు. వచ్చే ఏడాదిలో ఈ అమ్మడు తన సినిమాలతో వస్తానంటూ ఆ మధ్య ఒక ఇంటర్వ్యూలో ధీమాగా చెప్పుకొచ్చింది. నభా నటేష్ సినిమా ఆఫర్ల సంగతి పక్కన పెడితే రెగ్యులర్‌గా సోషల్ మీడియాలో అందాల ఆరబోత ఫోటోలు షేర్ చేస్తూ అందరి దృష్టిని ఆకర్షిస్తుంది. ఇంత అందమైన నభా నటేష్‌కి ఆఫర్లు రావడం లేదు పాపం అంటూ నెటిజన్స్ ఎప్పుడూ ఆవేదన వ్యక్తం చేస్తూ ఉంటారు. తాజాగా మరోసారి తన ఫాలోవర్స్‌తో పాటు అంతా కూడా అబ్బ నభా అంటూ చూపు తిప్పుకోనివ్వకుండా చూసే విధంగా అందమైన ఫోటో షూట్‌ను షేర్ చేసింది. బ్లూ నెట్టెడ్ డ్రెస్‌లో కనిపించిన ఈ అమ్మడు కవ్విస్తోంది. క్లీ వేజ్ షో తో మతి పోగొడుతున్న ఈ అమ్మడు మళ్లీ మళ్లీ తిరిగి చూసే విధంగా ఉందంటూ నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. సాదారణంగానే నభా నటేష్ అందాల ఆరబోత ఫోటోలు వైరల్ అవుతూ ఉంటాయి. అయితే ఈసారి అంతకు మించి అన్నట్లుగా అందంగా నభా కనిపిస్తుంది అంటూ అభిమానులతో పాటు అంతా కామెంట్స్ చేస్తున్నారు. సింపుల్ మేకోవర్‌తో, సింపుల్ ఔట్ ఫిట్‌లో నభా నటేష్ ఆకట్టుకుంది. సింప్లీ సూపర్ అనే విధంగా ఉన్న నభా నటేష్ ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. కరోనా ముందు వరకు ఈ అమ్మడు వరుస సినిమా ఆఫర్లు దక్కించుకుంది. ఇస్మార్ట్ శంకర్ సినిమా తర్వాత ఇండస్ట్రీలో ఈ అమ్మడు బిజీ అవుతుందని అంతా భావించారు. కానీ అదృష్టం కలిసి రాకపోవడంతో ఈ అమ్మడికి కరోనా కారణంగా ఆఫర్లు దక్కలేదు. ఏడాది పాటు పెద్దగా సినిమాలు చేయక పోవడం వల్ల ఆఫర్లు తగ్గాయి. ఈ మధ్య కాలంలో సోషల్ మీడియాలో అందమైన ఫోటోలు షేర్ చేయడం ద్వారా మళ్లీ సినిమా ఇండస్ట్రీలో బిజీ కావాలని ప్రయత్నాలు చేస్తుంది. అది ఎంతవరకు సాధ్యం అనేది చూడాలి. కర్ణాటకలోని ఉడిపిలో ఇంజనీరింగ్ పూర్తి చేసిన ఈ అమ్మడు జాతీయ అవార్డ్ గ్రహీత ప్రకాష్ బెలవాడి ఆధ్వర్యంలో నాటకాల్లో నటించింది. అంతే కాకుండా మోడలింగ్ తోనూ ఇండస్ట్రీలో గుర్తింపు దక్కించుకుంది. కాలేజ్ రోజుల్లోనే భరతనాట్యం శిక్షణ పొందడం వల్ల ఈ అమ్మడికి డాన్స్‌లో మంచి ప్రావిణ్యం దక్కింది. ఇండస్ట్రీలో ఎంతో మంది హీరోయిన్స్‌తో పోల్చితే నభా నటేష్ అద్భుతమైన డాన్సర్‌గా గుర్తింపు దక్కించుకుంది. ప్రస్తుతం ఈ అమ్మడు కొత్త సినిమాల కోసం వెయిట్ చేస్తుంది. ఒకటి రెండు సినిమాలకు సంబంధించిన చర్చలు జరుగుతున్నాయి. త్వరలోనే ఒక సినిమా అయినా కమిట్ అయ్యే అవకాశాలు ఉన్నాయి.

# డ్రగ్స్ కేసులో హీరో శ్రీరామ్ అరెస్ట్



కోలీవుడ్ హీరో శ్రీరామ్ మాదకద్రవ్యాల కేసులో అరెస్ట్ కావడం తమిళ చిత్ర పరిశ్రమలో తీవ్ర కలకలం రేపింది. తెలుగు ప్రేక్షకులకు కూడా సుపరిచితుడైన ఆయనను చెన్నై పోలీసులు ఈరోజు అదుపులోకి తీసుకున్నారు. ఏఐఏడీఎంకే మాజీ నేత ప్రసాద్ నుంచి శ్రీరామ్ డ్రగ్స్ కొనుగోలు చేసినట్లు ఆరోపణలు రావడంతో ఈ అరెస్ట్ జరిగింది.

వివరాల్లోకి వెళితే, చెన్నై నార్కోటిక్స్ ఇంటెలిజెన్స్ యూనిట్ పోలీసులు డ్రగ్స్ కేసు విచారణలో భాగంగా నటుడు శ్రీరామ్‌ను అరెస్ట్ చేశారు. అరెస్ట్ అనంతరం ఆయనను రాజీవ్ గాంధీ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి వైద్య పరీక్షలు నిర్వహించారు. అక్కడ శ్రీరామ్ రక్త నమూనాలను సేకరించినట్లు సమాచారం. ఆ తర్వాత నుంగంబాక్కం పోలీస్ స్టేషన్‌కు తరలించి సుమారు రెండు గంటల పాటు అధికారులు ఆయన్ను విచారించారు. ఈ డ్రగ్స్ కేసులో ఇప్పటికే అన్నాడీఎంకే మాజీ నేత ప్రసాద్‌తో పాటు మరో ఇద్దరిని పోలీసులు అరెస్ట్ చేశారు. వారిని విచారించినప్పుడు లభించిన సమాచారం ఆధారంగా నటుడు శ్రీరామ్‌ను కూడా అదుపులోకి తీసుకుని విచారణ జరుపుతున్నట్లు తెలుస్తోంది. తిరుపతికి చెందిన శ్రీకాంత్, సినిమాల్లో అవకాశాల కోసం చిన్న వయసులోనే చెన్నైకి వెళ్లారు. అక్కడ తన పేరును శ్రీరామ్‌గా మార్చుకుని, తొలుత చిన్న పాత్రలు పోషించారు. 'రోజా పూలు' సినిమాతో తెలుగు, తమిళ భాషల్లో హీరోగా పరిచయమయ్యారు. ఆ తర్వాత 'ఒకరికి ఒకరు' సినిమాతో మంచి గుర్తింపు తెచ్చుకుని, తెలుగు, తమిళ, కన్నడ భాషల్లో పలు చిత్రాల్లో నటించారు. ఇటీవలే 'హరికథ' అనే వెబ్ సిరీస్‌లో కూడా శ్రీరామ్ కనిపించారు. ప్రముఖ దర్శకుడు శంకర్ దర్శకత్వంలో, విజయ్ హీరోగా వచ్చిన 'స్నేహితులు' చిత్రంలో జీవాతో కలిసి శ్రీరామ్ కీలక పాత్ర పోషించారు. ప్రస్తుతం శ్రీరామ్ అరెస్ట్ వార్త చెన్నై సినీ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది. ఈ కేసు విచారణలో మరిన్ని విషయాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉందని భావిస్తున్నారు.

## మహేశ్ బాబు మనసు దోచిన 'సితారే జమీన్ పర్'




బాలీవుడ్ నటుడు ఆమిర్ ఖాన్ తాజా చిత్రం 'సితారే జమీన్ పర్' పై సూపర్ స్టార్ మహేశ్ బాబు ప్రశంసల వర్షం కురిపించారు. ఇటీవల విడుదలైన ఈ సినిమాను వీక్షించిన ఆయన, తన అనుభూతిని ఎక్స్ (ట్విట్టర్) వేదికగా అభిమానులతో పంచుకున్నారు. ఈ చిత్రం ప్రతి ఒక్కరినీ నవ్విస్తుందని, కంటతడి పెట్టిస్తుందని, అదే సమయంలో చప్పట్లు కొట్టేలా చేస్తుందని ఆయన పేర్కొన్నారు. మహేశ్ బాబు తన పోస్ట్‌లో.. ""సితారే జమీన్ పర్' ఒక అద్భుతమైన సినిమా. ఆమిర్ ఖాన్ గత చిత్రాల మాదిరిగానే ఇది కూడా ఒక క్లాసిక్. ఈ సినిమా చూసిన తర్వాత ప్రతి ఒక్కరూ కచ్చితంగా చిరునవ్వుతో బయటకు వస్తారు" అంటూ చిత్ర బృందానికి అభినందనలు తెలిపారు. ఆయన మాటలు సినిమాపై ప్రేక్షకుల్లో మరింత ఆసక్తిని రేకెత్తిస్తున్నాయి. 'సితారే జమీన్ పర్' చిత్రం ఈ నెల 20న ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఇది 'తారే జమీన్ పర్' చిత్రానికి సీక్వెల్‌గా ప్రచారం పొందింది. మానసిక సవాళ్లను ఎదుర్కొంటున్న కొందరికి ఒక కోచ్ బాస్కెట్‌బాల్ క్రీడలో శిక్షణ ఇచ్చి, వారిని ఉత్తమ క్రీడాకారులుగా తీర్చిదిద్దే ఇతివృత్తంతో ఈ సినిమా రూపుదిద్దుకుంది. ఇందులో ఆమిర్ ఖాన్ కోచ్ పాత్రలో కనిపించి ప్రేక్షకులను మెప్పిస్తున్నారు.




## రకుల్ సమ్మోహన రూపానికి ఫిదా

సౌత్ లో స్టార్ హీరోయిన్ గా ఓ వెలుగు వెలిగిన రకుల్ ప్రీత్ సింగ్, ఆ తర్వాత బాలీవుడ్ సినిమాల్లో నటించిన సంగతి తెలిసిందే. ముంబై చిత్రసీమలోను రకుల్ ఫ్యాషనిస్టా వైబ్స్ కి ఫిదా అవ్వని వారు లేరు. అక్కడ నటుడు, ప్రముఖ నిర్మాత జాకీ భగ్నానీ ఈ బ్యూటీతో నిండా ప్రేమలో మునిగిన సంగతి తెలిసిందే. రకుల్-భగ్నానీ జంట వివాహం అనంతర జీవనశైలి గురించి ఎక్కువగా చర్చ సాగుతోంది. ఈ జంట చాలా కోణాల్లో ఆదర్శ జంట. ప్రధాని నరేంద్ర మోదీ ఫిట్ ఇండియా ఉద్యమంలో గౌరవనీయ పురస్కారాన్ని కూడా అందుకున్నారు. యోగా డే ఉత్సవాల నుంచి భర్త జాకీ భగ్నానీతో రకుల్ యోగా ఫీట్స్ కి సంబంధించిన ఫోటోలు వీడియోలు వైరల్ అయ్యాయి. రకుల్ నిరంతర ఫోటోషూట్లు ఇప్పుడు ఇంటర్నెట్ లో వైరల్ గా మారుతున్నాయి. % తాజాగా హిందూస్తాన్ టైమ్స్ కోసం స్పెషల్ ఫోటోషూట్ లో పాల్గొంది రకుల్. ఇది ఫ్యాషనిస్టా రకుల్ లో కొత్త కోణాన్ని ఆవిష్కరించింది. రకుల్ ఫోటోషూట్లలో వన్ ఆఫ్ ది బెస్ట్ అని పొగిడేస్తే తప్పు లేదు. రకుల్ ముగ్ధ మనోహర రూపాన్ని ఫోటోగ్రాఫర్ క్యాప్చుర్ చేసిన తీరు ఎంతగానో ఆకట్టుకుంటోంది. రకుల్ పూసలతో రూపొందించిన డిజైనర్ టాప్ ధరించి అందంగా కనిపించింది. ఆ మెడలో అలంకరించిన డిజైనర్ ఆభరణం, చెవులకు డిజైనర్ లోలాకుల కాంబినేషన్ ఎంతగానో ఆకర్షిస్తోంది. అలాగే డిజైనర్ బ్రీడ్స్ బ్లౌజ్ కి తగ్గట్టే పొడవాటి లెహంగాను రకుల్ ధరించింది. కెరీర్ మ్యాటర్ కి వస్తే రకుల్ చివరిగా భారతీయుడు 2 (ఇండియన్ 2)లో కనిపించింది. ఆ సినిమా బాక్సాఫీస్ వద్ద డిజాస్టర్ అయిన సంగతి తెలిసిందే. తదుపరి భారతీయుడు 3లో నటించాల్సి ఉంది.. కానీ దీనికి సంబంధించిన అప్ డేట్ లేదు. అలాగే అజయ్ దేవగన్ సరసన దేదే ప్యార్ దే 2లోను రకుల్ నటిస్తోంది.

## 'పెద్ది' కోసం చరణ్ మరో సాహసం..

### ఉత్కంఠ రేపుతున్న రాత్రివేళ పోరాట దృశ్యాలు!



గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ కథానాయకుడిగా, సంచలన దర్శకుడు బుచ్చిబాబు సానా దర్శకత్వంలో రూపుదిద్దుకుంటున్న ప్రతిష్ఠాత్మక చిత్రం 'పెద్ది'. ఈ సినిమా చిత్రీకరణ శరవేగంగా జరుగుతోంది. తాజాగా, ఈ చిత్ర యూనిట్ ఓ కీలకమైన, ఉత్కంఠభరితమైన నైట్ యాక్షన్ సీక్వెన్స్‌ను విజయవంతంగా పూర్తి చేసినట్లు సమాచారం. ఈ యాక్షన్ ఘట్టాన్ని సహజమైన లైటింగ్‌కు పేరుపొందిన సినిమాటోగ్రాఫర్ రత్నవేలు తన కెమెరాలో బంధించారు. ఈ నైట్ యాక్షన్ సీక్వెన్స్‌ను 'గ్రిట్టీ విజువల్స్‌తో కూడిన అద్భుతమైన ఘట్టం'గా చిత్రీకరించినట్లు ఆయన తెలిపారు. నటుడిగా రామ్ చరణ్ అంకితభావాన్ని, నటనను ప్రశంసిస్తూ, ఆయన సెట్స్‌లో 'నిప్పులు చెరుగుతున్నారని' రత్నవేలు పేర్కొన్నారు. కొద్ది రోజుల క్రితమే ఈ సినిమా కోసం భారతీయ సినిమాలో మునుపెన్నడూ చూడని విధంగా ఒక భారీ ట్రైన్ యాక్షన్ సీక్వెన్స్‌ను చిత్రీకరించిన విషయం తెలిసిందే. హైదరాబాద్‌లో ప్రత్యేకంగా నిర్మించిన భారీ సెట్‌లో ఈ సన్నివేశాలను చిత్రీకరించారు. ఈ ట్రైన్ ఎపిసోడ్ కోసం ప్రఖ్యాత ప్రొడక్షన్ డిజైనర్ అవినాష్ కొల్లా అత్యంత శ్రద్ధతో సెట్‌ను రూపొందించారని, ఇది భారతీయ సినిమా యాక్షన్ ప్రమాణాలను మరో స్థాయికి తీసుకెళ్తుందని చిత్ర వర్గాలు చెబుతున్నాయి. జూన్ 19 వరకు చిత్రీకరించిన ఈ సన్నివేశాల్లో రామ్ చరణ్ పలు సాహసోపేతమైన, ప్రమాదకరమైన స్టంట్స్ చేశారని తెలిసింది. ఈ చిత్రంలోని యాక్షన్ సన్నివేశాలకు 'పుష్ప 2' ఫేమ్, అలాగే క్రికెట్ షాట్‌తో పేరుగాంచిన నబకాంత్ మాస్టర్ కొరియోగ్రఫీ అందిస్తున్నారు. దర్శకుడు బుచ్చిబాబు సానా సృష్టిస్తున్న ఈ భారీ ప్రపంచంలో రామ్ చరణ్ పూర్తిగా లీనమై, పాత్రకు ప్రాణం పోయడానికి తన శాయశక్తులా కృషి చేస్తున్నారని సమాచారం.

## పేరు మార్చకపోతే స్క్రీనింగ్ కుదరదు..

### అనుపమ, సురేశ్ గోపి సినిమాకు సెన్సార్ సర్టిఫికెట్ నిరాకరణ




నటి అనుపమ పరమేశ్వరన్ తాజాగా కష్టాల్లో పడింది. ఆమె నటించిన మలయాళ చిత్రం 'జానకి వర్సెస్ స్టేట్ ఆఫ్ కేరళ'. ఈ సినిమాలో కేంద్ర మంత్రి, నటుడు సురేశ్ గోపి కీలక పాత్రలో నటించారు. ఈ సినిమా జూన్ 27న విడుదలకు సిద్ధమైంది. అయితే ఈ సినిమా విడుదలకు తాజాగా సెన్సార్ బోర్డు అడ్డుకట్ట వేసింది. ఈ సినిమాకు సర్టిఫికేట్ ఇచ్చేందుకు నిరాకరించింది. జానకి అనే మహిళ కోర్టులో చేసే న్యాయపోరాటం గురించి ఈ సినిమాను తెరకెక్కించారు. జానకి పాత్రలో అనుపమనటిస్తుంది. ప్రవీణ్ నారాయణ్ ఈ సినిమాకు దర్శకుడు. అయితే సీతా దేవికి మరో పేరే జానకి. దీంతో దాడికి గురైన మహిళకు ఆ పేరు పెట్టడాన్ని సెన్సార్ బోర్డు తప్పుబట్టింది. వెంటనే టైటిల్, పాత్ర పేరును మార్చాలని చిత్ర యూనిట్‌కి సూచించింది. లేదంటే స్క్రీనింగ్‌కు అనుమతి ఇవ్వమని తేల్చి చెప్పేసింది. ఇక ఫిల్మ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ ఆఫ్ కేరళ ప్రధాన కార్యదర్శి, ప్రముఖ దర్శకుడు ఉన్ని కృష్ణన్ ఈ వివాదం గురించి మాట్లాడుతూ.. జానకి అనే పేరును ఉపయోగించరాదని సెన్సార్ బోర్డు చిత్ర యూనిట్‌కి స్పష్టంగా తెలియజేసినట్లు చెప్పారు. మరో నిర్మాత కూడా తన సినిమా విషయంలో ఇలాంటి సమస్యే ఎదురుకున్నానని.. అప్పుడు జానకి అనే పేరును 'జయంతి' అనే మార్చామని తెలిపారు. మరి 'జానకి వర్సెస్ స్టేట్ ఆఫ్ కేరళ' చిత్ర యూనిట్ ఏం చేస్తుందో వేచి చూడాల్సిందే.